


ఉర్దూ దేశీయ భాష -దానిని తిరస్కరించే అధికారం లేదు

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -45 గురువారం 17 ఏప్రిల్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## సింగరేణి విస్తరణకు నాంది

**నైనీ గని ఒడిశాలో సింగరేణి గని ఏర్పాటు**

**యావత్తు తెలంగాణకు గర్వకారణం 13 దశాబ్దాల సింగరేణి చరిత్రలో**

**ఇది సువర్ణాధ్యాయం ఒడిశాలోని నైనీ గనిని వర్చువల్‌గా ప్రారంభించిన**

**డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క భవిష్యత్ తరాలకు**

**బంగారుబాట : ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ట్వీట్**

హైదరాబాద్ ఏప్రిల్ 16(జర్నలిస్ట్ వార్త):
సింగరేణి సంస్థ తన 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా ఇ తర రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించుకోవడం ఒక సువర్ణ అధ్యాయమని, ఒడిశా రాష్ట్రంలో నైనీ గని ప్రా రంభంతో సింగరేణి తన విశ్వవ్యాప్త విస్తరణకు శ్రీ కారం చుట్టిందని డిప్యూటీసిఎం, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బుధవా రం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ నుంచి ఆయన ఒడిశా రాష్ట్రంలో సింగరేణి చేపట్టిన నైనీ బొ గ్గు బ్లాక్‌ను వర్చువల్ గా ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.



## చెట్లు పునరుద్ధరించకపోతే

# అధికారులు జైలుకే

**నాలుగు వారాల్లో పునరుద్ధరణ నివేదిక సమర్పించాలని సుప్రీంఆదేశం**

**సుప్రీం మార్గదర్శకాలు విస్మరించి**

**చెట్ల నరికివేతపై ఆగ్రహం**

**ఆ భూముల్లోనే తాత్కాలిక జైలు నిర్మించి**

**అధికారులను వేస్తాం**

**స్టేటస్‌కో కొనసాగుతుందని వెల్లడి...**

**విచారణ మే 15కు వాయిదా**

న్యూఢిల్లీ,ఏప్రిల్ 16(జర్నలిస్ట్ వార్త):
కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. చెట్ల నరికివేతపై రేవంత్ సర్కార్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్లు కొట్టేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి నిలదీశారు. సీఎస్‌ను కాపాడాలని అనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలని అన్నారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక సిద్ధం చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు. అప్పటి వరకు స్టేటస్ కో కొనసాగుతుందని అన్నారు.
మిగతాది 2లో...




## సీనియర్ అధికారి స్మితా సబర్వాల్‌కు నోటీసులు

**గచ్చిబౌలి భూములపై వీడియో షేర్**



హైదరాబాద్,ఏప్రిల్ 16(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితా సబర్వాల్‌కి రాష్ట్ర పోలీసుల నుంచి నోటీసు అందింది. దీనికి కారణం స్మితా సబర్వాల్ సామాజిక మాధ్యమాల్లో కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల అడవి ధ్వంసానికి సంబంధించిన ఓ ఏఐ రూపొందించిన చిత్రం షేర్ చేయడమే. ఈ చిత్రం మార్చి 31న 'సోషల్ మీడియా హ్యాండిల్ నుంచి షేర్ చేయబడింది. మిగతాది 2లో...

## జపాన్‌లో పెట్టుబడుల వేట

**జపాన్ చేరుకున్న సిఎం రేవంత్ బృందం**

**వారం రోజుల పాటు జపాన్‌లో**

**ఆతిథ్య విందు ఇచ్చిన భారత రాయబారి**

**సోని గ్రూప్ సహా వివిధ సంస్థలతో భేటీ**



హైదరాబాద్,ఏప్రిల్ 16(జర్నలిస్ట్ వార్త):
వారం రోజుల పర్యటన నిమిత్తం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం జపాన్ చేరుకుంది. అక్కడి భారత రాయబారి శిబు జార్జ్.. సీఎం, అధికారులకు ఆతిథ్య విందు ఇచ్చారు. టోక్యోలోని వందేళ్ల నాటి ఇండియా హౌజ్‌లో ఇచ్చిన విందులో సీఎం రేవంత్ బృందంతో పాటు– పలువురు తమిళనాడుకు చెందిన ఎంపీలు పాల్గొన్నారు. వివిధ అంశాలపై రాయబారి, తమిళ ఎంపీలతో సీఎం రేవంత్ చర్చించారు. సీఎం రేవంత్‌రెడ్డి.. గురువారం టోక్యోలోని సోనీ గ్రూప్, జపాన్ ఇంటర్నేషనల్ కో–ఆపరేషన్ ఏజెన్సీ.. జెట్రో, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్, వివిధ సంస్థలతో సమావేశం కానున్నారు. సాయంత్రం తోషిబా ఫ్యాక్టరీని రాష్ట్ర బృందం సందర్శించనుంది. ఐటీ–, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి బయలుదేరి గురువారం జపాన్ చేరుకోనున్నారు.

## స్టే నిరాకరణ..!



- వక్ఫ్ రాజ్యాంగ బద్ధతపై సుప్రీం విచారణ
- స్టే ఇవ్వడానికి సుప్రీం ధర్మాసనం నిరాకరణ
- విచారణ నేటికి వాయిదా వేసిన ధర్మాసనం

న్యూఢిల్లీ,ఏప్రిల్ 16(జర్నలిస్ట్ వార్త): వక్ఫ్ సవరణ చట్టం–2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిగింది. వక్ఫ్ చట్టంపై స్టే విధించేందుకు సుప్రీం నిరాకరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురుసభ్యుల ధర్మాసనం వాటిని విచారించింది. వక్ఫ్ చట్టరూపాన్ని ఆర్టికల్ 26 నిరోధించదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రికమైందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అందరికీ వర్తించే ఈ నిబంధన లౌకికమైన స్వభాన్ని కలిగిఉందని చెప్పింది. అలాగే కేంద్రానికి పలు ప్రశ్నలు సంధించింది. ఈ మేరకు నోటీసులు జారీచేసింది. వందల ఏళ్లనాటి ఆస్తులకు పత్రాలు ఎక్కడినుంచి వస్తాయని ప్రశ్నించింది. వక్ఫ్ చట్టంపై ఆందోళనల్లో హింస చోటుచేసుకోవడం బాధాకరమని వ్యాఖ్యానించింది. పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబల్ అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించారు.
మిగతాది 2లో...

## 15మందితో గద్దర్ అవార్డుల జ్యూరీ కమిటీ

**చైర్‌పర్సన్‌గా జయసుధ నియామకం**



2లో.

## ప్రభుత్వానికి గుణపాఠం కావాలి

**సుప్రీం తీర్పును స్వాగతించిన బిఆర్ఎస్**

**ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలన్న కెటిఆర్**

హైదరాబాద్ఏప్రిల్ 16(జర్నలిస్ట్ వార్త):
కంచె గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు ఆదేశాలను భారత రాష్ట్ర సమితి స్వాగతం తెలిపింది.ఇది ప్రభుత్వానికి గుణపాఠం కావాలని అన్నారు. కంచ గచ్చిబౌలిలో ధ్వంసం చేసిన అడవులను పునరుద్ధరించాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్‌కు వన్యప్రాణులను కాపాడాలంటూ ఆదేశాలు ఇవ్వడం గొప్ప విజయమని పేర్కొన్నారు.. వన్యప్రాణుల పట్ల, పర్యావరణ పరిరక్షణకు పాటుపడే ప్రతి ఒక్కరికి దక్కిన విజయం అంటూ పేర్కొన్నారు. గొంతులేని మూగజీవాల కోసం, చెట్ల కోసం, పర్యావరణం కోసం అండగా నిలబడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర



సాధికారిక కమిటీ ఇచ్చిన సిఫార్సులను కూడా భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నదని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిని ప్రైవేట్ పార్టీకి తాకట్టు పెట్టినమిగతాది 2లో...

## సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్



**కేంద్ర న్యాయ శాఖకు సిఫార్సు చేసిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి**

**మే 13వ తేదీన ముగియనున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీకాలం**

**మే 14న నూతన సీజేఐగా ప్రమాణం చేయనున్న జస్టిస్ బీఆర్ గవాయ్**

ఏప్రిల్ 16(జర్నలిస్ట్ వార్త):
భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బీ.ఆర్. గవాయ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. మిగతాది 2లో...



## నగరంలో భారీగా డ్రగ్స్ పట్టివేత

**ఇద్దరిని అదుపులోని తీసుకున్న పోలీసులు**

2లో.

అక్షరం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# సింగరేణి విస్తరణకు నాంది

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒడిశాలో గని ప్రారంభించడం సింగరేణి సంస్థ కే కాకుండా యావత్తు తెలంగాణ రాష్ట్రానికి ఒక ఆనందకరమైన సందర్భమన్నారు. ఈ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి కి కేటాయించి తొమ్మిది ఏళ్ళు అయినప్పటికీ వివిధ ర కాల అనుమతులు అందడంలో జాప్యం వల్ల ప్రారంభానికి నోచుకోలేదన్నారు. ఏడాది క్రితం ప్రజా ప్రభు త్వం కొలువు దీరిన వెంటనే సిఎం రేవంత్ రెడ్డి, తాను కేంద్ర బొగ్గు శాఖ మంత్రినిపలుమార్లు కలిసి పూర్తి అనుమతులకు సానుకూలత సాధించామన్నారు. ప్రభుత్వం చూపిన ప్రత్యేక చొరవ వల్లే ఏడాదిలోనే దీనిని ప్రారంభించుకోవడం ప్రజా ప్రభుత్వానికి సింగరేణి అభివృద్ధిపై ఉన్న నిబద్ధతను తెలియచేస్తుందని పేర్కొన్నారు. నేడు ఒడిశాలో ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకు సింగరేణి విస్తరణలో ఒక తొలి అడుగు గా ఆయన అభివర్ణించారు. ఇక్కడి నుండి ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు కూడా సింగరేణి విస్తరిస్తుందన్నారు. త్వరలో సింగరేణి గ్లోబల్ కంపెనీగా రూపుదిద్దుకోనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నైనీ గని ప్రారంభానికి సహకరించిన కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి, ఒడిశా ప్రాంతానికి చెందిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, స్థానిక ఎమ్మెల్యే అగస్టీ బెహరా, ఇతర ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

అంగూల్ అభివృద్ధి కి పూర్తి కృషి : గత ఏడాది జులైలో తన ఒడిశా పర్యటన సందర్భంగా అంగూల్ ప్రాంత అభివృద్ధికి తాను ఇచ్చిన ప్రతీ హామీని త్వరలోనే సింగరేణి సంస్థ అమలు జరుపుతుందని, ఆ ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అని, కేవలం వాణిజ్యం కోసం పని చేసే కంపెనీ కాదని, సామాజిక స్పృహతో ఇక్కడ కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చారు. అంగూల్ ప్రాంత ప్రజల ఉపాధి అవకాశాలు మరింతగా మెరుగుపరచడం కోసం 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని కూడా నైనీ కి సమీపంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించిన స్థల సేకరణకు ఒడిశా ప్రభుత్వం సహకరించాల్సిందిగా కోరారు. ఇతర రాష్ట్రంలో తొలిసారిగా బొగ్గు తవ్వకం ప్రారంభించిన సింగరేణి, ఈ గనిని ఆదర్శప్రాయంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఒడిశాలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఒక చరిత్రాత్మక సందర్భమని, ఇది సింగరేణి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.నైనీ బొగ్గు గని వద్ద జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అగస్తి బెహరా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ తమ ప్రాంతంలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ గనికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అంగూల్ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తమ రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, సింగరేణి సీఎండీకి తన శుభాకాంక్షలు తెలిపారు. నైనీ నుంచి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చూపిన ప్రత్యేక చొరవ, సహకారం వలన నైనీ బొగ్గు బ్లాక్ ను ఈ రోజు ప్రారంభించుకోగలిగామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గ నిర్దేశంలో థర్మల్ పవర్ ప్లాంట్‌ను కూడా ప్రారంభిస్తామని, మరిన్ని అభివృద్ధి, విస్తరణ కార్యక్రమాలను విజయవంతంగా చేపడతామన్నారు.కార్యక్రమంలో ప్రజా భవన్ నుంచి ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఓఎస్డీ సురేందర్ రెడ్డి, సింగరేణి ఈడీ(కోల్ మూమెంట్) ఎస్‌డిఎం సుభానీ పాల్గొనగా నైనీ నుంచి సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, నైనీ జీఎం టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చెట్లు పునరుద్ధరించకపోతే అధికారులు జైలుకే

(మొదటి పేజి తరువాయి)

కంచ గచ్చిబౌలి భూముల అంశంపై జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చెట్లు కొట్టివేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వ తరపున లాయర్ స్పందిస్తూ జామాయిల్ తరహా చెట్లు-, పొదలను అనుమతి తీసుకునే తొలగించామని తెలిపారు. అందుకు చెట్ల నరికివేతపై సమర్థించుకోవద్దని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారో లేదో చెప్పాలన్నారు. వారంతపు సెలవుల్లో మూడు రోజుల్లో చెట్లు కొట్టాల్సిన తొందర ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. మీరు చెట్లు కొట్టడం వల్ల అక్కడ జంతువుల మీద కుక్కలు దాడి చేస్తున్నాయని.. ఆ వీడియోలను చూసి ఆందోళనకు గురయ్యామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అవసరమైతే 2400 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా కొట్టకుండా ఆదేశాలివ్వాల్సి వస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఊరుకోమని జస్టిస్ గవాయి హెచ్చరించారు. భూముల మార్టిగేజ్‌తో తమకు సంబంధం లేదని.. చెట్ల నరికివేత గురించే తాము మాట్లాడుతున్నామని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో అడవులు లేవని వాదిస్తే.. అదే ప్రాంతంలో జైలు కట్టి అందులోనే అధికారులను పెట్టాల్సి ఉంటుందని జస్టిస్ బీఆర్ గవాయి హెచ్చరించారు. చెట్లు కొట్టేసే ముందు అనుమతి ఉందా లేదా అన్నదే ముఖ్యమని తెలిపారు. అనుమతులు లేకుండా చెట్లు- కొట్టేసినందుకు సీఎస్ సహా అధికారులు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీఎస్‌ను కాపాడాలనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలన్నారు. పునరుద్ధరణ ఎలా చేస్తారు? ఎంతకాలంలో చేస్తారు? జంతు జాలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని ఆదేశించారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందని, దాని ప్రకారం స్వయం అనుమతులుగా ప్రభుత్వం వ్యవహరించిందని అమికస్ క్యూరీ సుప్రీంకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడటానికి మేము ఇక్కడ ఉన్నాం. అధికారుల అనుమతి లేకుండా ఎన్ని చెట్లను నరికివేశారో అనే ఆందోళన మాత్రమే ఉంది. చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలి. మేము బుల్డోజర్ ఉనికి, 100 ఎకరాల అడవిని తొలగించడం గురించి మాత్రమే ఆందోళన చెందుతున్నాం. మీరు నిర్మించాలనుకుంటే, మీరు అనుమతులు తీసుకొని ఉండాలి అని జస్టిస్ అన్నారు. 2004 నుంచి ఈ భూముల వ్యవహారం, కోర్టుల్లో ఉన్న పరిస్థితి, తర్వాత చుట్టుపక్కల జరిగిన అభివృద్ధి, ఐటి పార్కు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన వివారలను కోర్టుకు చెప్పారు. అయితే వంద ఎకరాల్లో జరిగిన నష్టాన్ని ఎలా పూడ్చాలన్న విషయం పైనే మేము దృష్టి సారించాలని అంటున్నామని జస్టిస్ గవాయ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం.ఆ భూముల్లో ఉన్న జంతుజాలాన్ని ఎలా సంరక్షిస్తారో చెప్పాలన్నారు. ఆర్టికల్ 142 కింద పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం. పునరుద్ధరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తే, మీ అధికారులను తాత్కాలికంగా జైలుకు పంపిస్తాం అని కఠినంగానే అన్నారు. 100 ఎకరాల్లో జరిగిన నష్టం కారణంగా ప్రభావితమైన వన్యప్రాణులను రక్షించేందుకు అవసరమైన తక్షణ చర్యలను పరిశీలించి, అమలులోకి తీసుకురావాలని తెలంగాణ వన్యప్రాణి సంరక్షణాధికారిని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. పునరుద్ధరణ ఎలా చేస్తారు, ఎంత కాలంలో చేస్తారు, జంతు జలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశించింది. నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది ధర్మాసనం. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశాల్లో పేర్కొంది. తదుపరి విచారణను మే 15కు సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

# భూ సమస్యలు లేని తెలంగాణే లక్ష్యంగా భూభారతి

**నేటి నుంచి పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులు..**

**ప్రత్యేక ఫార్మాట్‌లో దరఖాస్తు**

**మద్దూర్ మండలంలో ప్రారంభించనున్న: రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**



°,(హైదరాబాద్)ఏప్రిల్ 16(జర్నలిస్ట్ వార్త):

భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా భూభారతి చట్టాన్నితీసుకువచ్చామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్థకత ఏర్పడుతుందన్నారు. భూభారతి అవగాహన సదస్సులపై గురువారం నాడు ఈ సందర్భంగా మంత్రి సమీక్షించారు.

ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో రేపటినుంచి (17వ తేదీ) రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేశామని అలాగే భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలు చేసే నాలుగు మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. నారాయణ్‌పేట జిల్లా మద్దూర్ మండలంలోని కాజాపురం గ్రామంలో భూభారతి పైలట్ ప్రాజెక్ట్‌ను తానే స్వయంగా ప్రారంభించనున్నట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఆతర్వాత వికారాబాద్ జిల్లా పూడూరు గ్రామంలో జరిగే అవగాహనా సదస్సులో పాల్గొంటానని చెప్పారు.18వ తేదీన ములుగు జిల్లా వెంకటాపురంలో ఉదయం జరిగే రెవెన్యూ సదస్సులోనూ, తర్వాత ఆదిలాబాద్ జిల్లాలోనూ జరిగే సదస్సులో పాల్గొంటానని మంత్రి పొంగులేటి తెలిపారు.రాష్ట్రంలోని నారాయణ్‌పేట్ జిల్లా మద్దూర్ మండలంతోపాటు , ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట,ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాల్లో ప్రయోగాత్మకంగా ఈచట్టాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ప్రయోగాత్మకంగా భూభారతిని అమలు చేసే ఈ నాలుగు మండలాల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటికి రశీదులను అందజేస్తారు. ఇందుకోసం ఒక ప్రత్యేక ఫార్మేట్ లో తయారుచేసిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సు ముందురోజే ప్రజలకు ఇవ్వడం జరుగుతుంది. ఎలాంటి భూసమస్యలు ఉన్నాయి,ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయి, వాటి ఏవిధంగా పరిష్కరించాలి, రానున్న రోజులలో చేపట్టాల్సిన చర్యలు, భూభారతి పోర్టల్‌పై ప్రజాస్పందనను చూసి భవిష్యత్తులో ఏవిధంగా ముందుకు వెళ్లాలనే విషయంపై చర్యలు తీసుకుంటామన్నారు. కోర్టు పరిధిలో ఉన్న భూముల మినహా ప్రతి దరఖాస్తును మే 1వ తేదీ నుంచి పరిష్కరిస్తామని తెలిపారు.వచ్చిన దరఖాస్తులను ఏరోజుకారోజు కంప్యూటర్ లో నమోదు చేసి ఆయా సంబంధిత అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. ఒకవైపు నాలుగు మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తూ మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో భూభారతి చట్టంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తామని వెల్లడించారు.ఈ అవగాహన సదస్సులకు సంబంధించి కలెక్టర్లు ప్రతిరోజూ ప్రతి మండలంలో రెండు కార్యక్రమాలలో పాల్గొనేవిధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మండల కేంద్రాల్లో తహశీల్దార్,డిప్యూటీ తహశీల్దార్ రెవెన్యూ ఇనస్పెక్టర్,సర్వేయర్ తదితర అధికారులతో బృందాలుగా ఏర్పడి సదస్సులు నిర్వహించాలని సూచించారు.ఈ అవగాహనా సదస్సులు పూర్తైన తర్వాత ఆ నాలుగు మండలాలలో నిర్వహించిన మాదిరిగానే రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ మినహా అన్ని మండలాల్లో నిర్వహిస్తామని

# 15మందితో గద్దర్ అవార్డుల జ్యూరీ కమిటీ

## చైర్‌పర్సన్‌గా జయసుధ నియామకం

°,(హైదరాబాద్)ఏప్రిల్ 16(జర్నలిస్ట్ వార్త):

తెలుగు సినిమా రంగాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ కమిటీకి చైర్‌పర్సన్‌గా నటి జయసుధను ఎంపిక చేశారు. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నిర్ణయం కూడా తీసుకుంది. ఈ క్రమంలో



15 మంది సభ్యులతో జ్యూరీ ఏర్పాటైంది. అవార్డుల కోసం దరఖాస్తు చేసిన నామినేషన్లను ఈ నెల 21 నుంచి జ్యూరీ పరిశీలించనుంది. జయసుధ, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్‌లతో సమావేశమైన ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు నామినేషన్లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని సూచించారు. ఎంపిక ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కోరారు. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం చలన చిత్ర అవార్డులను ఇస్తున్నట్లు గుర్తుచేసిన దిల్ రాజు.. ఉమ్మడి రాష్ట్రంలో కూడా చలన చిత్ర అవార్డులకు ఇంతటి స్పందన రాలేదన్నారు. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల కోసం అన్ని విభాగాల్లో 1248 నామినేషన్లురాగా వ్యక్తిగత కేటగిరీలో 1172, ఫీచర్ ఫిల్మ్, చిల్డ్రన్ ఫిల్మ్స్, డాక్యుమెంటరీ, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు తదితర కేటగిరిల్లో 76 దరఖాస్తులు అందినట్లు వెల్లడించారు.

# సీనియర్ అధికారి స్మితా సబర్వాల్‌కు నోటీసులు

(మొదటి పేజి తరువాయి)

ఇది మష్రూమ్ రాక్ వద్ద బుల్‌డోజర్లు, వాటిని చూస్తున్న నెమలి, జింక లాంటి జంతువులతో జిబ్లి స్టైల్‌లో రూపొందించబడినదిగా ఉంది. హైదరాబాద్ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని చిత్రంలో చూపించారు. ఈ విషయమై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ హబీబుల్లా ఖాన్ మాట్లాడుతూ.. భారతీయ నాగరిక సురక్షా సంహిత లోని సెక్షన్ 179 ప్రకారం స్మితా సబర్వాల్‌కు నోటీసు జారీ చేసినట్లు- తెలిపారు. అయితే, నోటీసులో పేర్కొన్న విషయాలను ఇప్పుడే బయటపెట్టలేమని స్పష్టం చేశారు. సెక్షన్ 179 ప్రకారం కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారి, సంబంధిత వ్యక్తులను స్టేట్‌మెంట్ ఇవ్వాలంటూ స్టేషన్‌కు హాజరయ్యేలా పిలిచే అధికారం కలిగి ఉంటాడు. ఈ నిబంధనల ఆధారంగానే స్మితాకు నోటీసు పంపినట్లు- తెలుస్తోంది. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ప్రజా చైతన్యాన్ని కలిగించే భాగంలో ఉన్న ఒక అధికారికి నోటీసు రావడం పట్ల అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏఐ చిత్రాన్ని షేర్ చేయడం వల్ల నేరపూరిత చర్యలకు దిగడమేంటన్న ప్రశ్నలు కూడా తెరపైకి వచ్చాయి.

# సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్

(మొదటి పేజి తరువాయి)

కేజీ బాలకృష్ణన్ తర్వాత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవి చేపడుతున్న రెండో దళిత జడ్జి జస్టిస్ గవాయ్. ఆయన మహారాష్ట్రలోని అమరావతికి చెందినవారు. మహారాష్ట్ర హైకోర్టు జడ్జిగా పనిచేసిన రాజా భోన్సాలేతో కలిసి పనిచేశారు. బాంబే హైకోర్టులో 1987 నుంచి 1990 మధ్య కాలంలో న్యాయవాదిగా విధులు నిర్వర్తించారు. 2000 సంవత్సరంలో ప్రభుత్వ ప్లీడరు, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు.2003లో హైకోర్టులో అదనపు జడ్జి బాధ్యతలను స్వీకరించారు. 2005లో పూర్తిస్థాయి జడ్జిగా నియమితులయ్యారు. 2019లో ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు.

## స్టే నిరాకరణ.!

(మొదటి పేజి తరువాయి)

ఈ చట్టం జాతీయస్థాయి పరిణామాలను కలిగి ఉందని, ఈ పిటిషన్లను హైకోర్టుకు రిఫర్ చేయొద్దని మరో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. వక్ఫ్ బై యూజర్ అనేది ఎప్పటినుంచో అమల్లో ఉన్న పద్ధతి అని మరో న్యాయవాది హుజేఫా అహ్మదీ వెల్లడించారు. మరోపక్క.. ప్రభుత్వం ఏర్పాటు- చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ వక్ఫ్ బిల్లుపై విస్తృత చర్చ జరిపిందని కేంద్రం కోర్టుకు వెల్లడించింది. అనంతరం కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఇటీవల మోదీ సర్కారు ఆమోదించిన వక్ఫ్ బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల పై సుప్రీం కోర్టు విచారణ ప్రారంభించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది. వక్ఫ్ బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో 10 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లు దాఖలు చేసిన వారిలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావేద్, టీఎంసి ఎంపీ మహువా మొయిత్ర, ఎస్పీ ఎంపీ జియా ఉర్ రెహమాన్, అర్జేడి ఎంపీ మనోజ్ కుమార్ ఝ, ఆప్ ఎమ్మెల్యే అమనాతుల్లా ఖాన్, మణిపూర్ ఎమ్మెల్యే షేక్ నూరుల్ హాసన్, వైసీపీ, డిఎంకె, టీవికే అధినేత విజయ్, సిపిఐ సహా కొన్ని ముస్లిం సంఘాలు ఉన్నాయి. ఇక, పిటీషనర్ల తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. మరోవైపు వక్ఫ్ బోర్డు సవరణ చట్టంను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణకు ముందు తమ వాదనలు కూడా వినాలని పలు రాష్ట్రాలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. పిటిషన్లు దాఖలు చేసిన రాష్ట్రాల్లో అస్సాం, రాజస్థాన్, ఛత్తీస్‌ఘఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. వీరంతా ఈ చట్టాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇక, కపిల్ సిబాల్ వాదనల ప్రకారం పార్లమెంటు చట్టం ద్వారా మత విశ్వాసంలో కీలకమైన అంతర్భాగ అంశాలలో తలదూర్చారని కపిల్ సిబాల్ అత్యున్నత న్యాయంస్థానం ముందుకు తీసుకెళ్లారు. ఆర్టికల్ 25, 26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని కపిల్ సిబాల్ అన్నారు.

# ప్రభుత్వానికి గుణపాఠం కావాలి

రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహారంలో ఆర్థిక అవకతవకలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసిన కేంద్ర సాధికారిక కమిటీ- మా పార్టీ వాదనను బలపరుస్తున్నదని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల తాకట్టు- విషయంలో పదివేల కోట్ల రూపాయల అవినీతికి రేవంత్ రెడ్డి పాల్పడ్డారని చేసిన ఆరోపణలను పునరుద్ఘాటించారు. అడవుల పట్ల, వన్యప్రాణుల పట్ల రేవంత్ రెడ్డి నెంబర్ వన్ విలన్‌గా మారాడని విమర్శించారు. పర్యావరణ విధ్వంసానికి... పర్యావరణ హత్యకు పాల్పడి తప్పించుకోలేరనే కనీస సోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇకనైనా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు సీఎం రేవంత్ రెడ్డి తనను తాను మోసం చేసుకున్న విషయాన్ని అర్థం చేసుకుని పర్యావరణ విధ్వంసం ఆపాలని కోరారు.

# నగరంలో భారీగా డ్రగ్స్ పట్టివేత

## ఇద్దరిని అదపులోని తీసుకున్న పోలీసులు



°,(హైదరాబాద్)ఏప్రిల్ 16(జర్నలిస్ట్ వార్త):

: :భాగ్యనగరాన్ని డ్రగ్స్ మహమ్మారి వదిలిపెట్టడం లేదు. పోలీసులు ఎన్ని కఠిన చర్యలు తీసుకున్నా డ్రగ్స్ సరఫరా కొత్తదారులు వెతుక్కుంటున్నారు. మత్తుపదార్థాలు సరఫరా చేస్తూ నమోదవుతున్న కేసులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. తాజాగా మరోసారి డ్రగ్స్ పట్టుపడడం తీవ్ర కలకలం సృష్టించింది. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. నిందితుల నుంచి రూ.40 లక్షల విలువైన అరకేజీ ఓజి కుష్ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించిన వివరాలను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ ఖురేషి వెల్లడించారు.డ్రగ్స్ విక్రయిస్తున్న ప్రతీక్ బట్‌తోపాటు చంద్రపాలక జయసూర్య అనే మరో వ్యక్తిని అరెస్టు చేసినట్లు- ఖురేషి తెలిపారు. నిందితుడు ప్రతీక్ బట్ ఓ సంస్థలో సూపర్ వైజర్‌గా పని చేస్తూ మత్తుపదార్థాలు అమ్ముతున్నట్లు కమిషనర్ వెల్లడించారు. గ్రాము ఓజి కుష్ డ్రగ్‌ను రూ.3వేలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం జయసూర్యకు ప్రతీక్ డ్రగ్స్ అమ్ముతుండగా పట్టుకున్నట్లు చెప్పారు. ప్రతీక్ నుంచి 500 గ్రాముల ఓజి కుష్ స్వాధీనం చేసుకున్నామని, దాని విలువ రూ.40 లక్షలు ఉంటుందని వెల్లడించారు. పక్కా సమాచారం మేరకు వారిద్దరినీ అరెస్టు చేసినట్లు- చెప్పారు. నిందితుల నుంచి ఆరు గ్రాముల చరసి, ఆరు విదేశం మద్యం బాటిళ్లు, స్కోడా కారు, ఎలక్ట్రిక్రల్ వేయింగ్ మిషన్ స్వాధీనం చేసుకున్నట్లు- కమిషనర్ ఖురేషి వెల్లడించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు సైతం ప్రతీక్ బట్ మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్టు- కమిషనర్ ఖురేషి తెలిపారు. ఓజి కుష్ అనేది గంజాయి కంటే 25 శాతం ఎక్కువ మత్తు ఇస్తుందని పేర్కొన్నారు. ఇది విదేశాల్లో ఎక్కువగా వినియోగిస్తుంటారని, గంజాయి లాగా దీన్ని పండించడానికి భూమి అవసరం లేదని చెప్పారు. భారతదేశంలో హిమాలయ పర్వతాల్లో ఓజి ఖుష్ పండించేందుకు అనుకూల వాతావరణం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ డ్రగ్ నీళ్లలోనే ఎక్కువగా పండుతుందని వెల్లడించారు. పట్టుకున్న ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. వీరినుంచి అమెరికాలోని ఫ్లోరిడా, కాలిఫోర్నియాలో పండించే ఓజీ కుష్ అనే డ్రగ్స్‌తో పాటు విదేశీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. స్కోడా కారు, గంజాయి, సింథటిక్ డ్రగ్స్, చరస్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు- తెలిపారు.

# బస్టాండ్ లో చలివేంద్రం ఏర్పాటు



**నర్సంపేట/ఏప్రిల్16(జర్నలిస్ట్ వార్త):** ఆర్టీసీ నర్సంపేట బస్టాండులో ప్రయాణికుల సౌకర్యార్థం శ్రీ గోగుల జయశ్రీ జ్ఞాపకార్థం వారి కుమారుడు రానా ప్రతాప్ రెడ్డి సహకారంతో వారి కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం చలివేంద్రండిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవి కాలం బస్టాండ్ లో ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారికి దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటుచేశామని దీనికి సహకరించిన గోగుల రానా ప్రతాప్ రెడ్డి కి, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గోగుల ప్రతాపరెడ్డి, రాణి రుద్ర రెడ్డి,రాయిడి రవిందర్ రెడ్డి,డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ , ఏం ఎఫ్ ప్రభాకర్ సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి,ఆఫీస్ స్టాఫ్, ప్రయాణికులు, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్యం పట్ల రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

**-మండల పశు వైద్యాధికారిని డాక్టర్ శృతి.**



**రాయపర్తి/ఏప్రిల్16(జర్నలిస్ట్ వార్త):**పశువుల ఆరోగ్యం పట్ల రైతులు మెలుకువలు పాటించి జాగ్రత్త లు తీసుకోవాలని మండల పశువైద్యాధికారిని డాక్టర్ శృతి అన్నారు. బుధవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో బృందంతో కలిసి గ్రామంలోని పర్యటించి పశువులు గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని శృతి మాట్లాడుతూ పశువులు గేదెలు, గోర్లు, కోళ్ల పెంపక దారులు వాటి ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన మెలకువలను రైతులకు వివరించారు.వేసవి కాలంలో వాటికి త్రాగునీరు సమృద్ధిగా అందించాలని ఎక్కువగా ఎండ తగలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.పశువుల ఆరోగ్యం పట్ల ఏమైనా సమస్యలు వస్తే వెంటనే పశువైద్యాధికారులను సంప్రదించి వైద్య సదుపాయాలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ లు సుమన్, చిత్ర,వెంకటయ్య, వి ఏ గణేష్, ఓఎస్ కపిల్,గోపాలమిత్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంటల వ్యవధిలో విద్యుత్ మరమ్మత్తులు



సత్తుపల్లి/ఏప్రిల్16(జర్నలిస్ట వార్త): సత్తుపల్లి పట్టణ విద్యుత్ ఉపకేంద్రంలో బుధవారం లింబ్ బ్లాస్ట్ అయి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. కేవలం గంటల వ్యవధిలోని పట్టణ విద్యుత్ అసిస్టెంట్ మేనేజర్ శరత్ ఖమ్మం నుండి టెక్నీషియన్లను రప్పించి మరమ్మత్తు చేయించారు. మధ్యాహ్నం 3:30 గంటలకు విద్యుత్ సరఫరాను ప్రజలకు అందించారు. దీంతో పట్టణ ప్రజలు, ఫ్యాక్టరీల యజమానులు, దుకాణాల యజమానులు ఏఈ ఉబ్బన శరత్ కు కృతజ్ఞతలు తెలిపారు. సకాలంలో స్పందించి ఎండ ను సైతం లెక్కచేయకుండా పనిచేసిన టెక్నీషియాన్ల కు శరత్ అభినందనలు తెలిపారు



## ఎ,ఫ్,ఎ,సి,హెచ్ఎం గా ఉంగరాల వెంకటేశ్వరరావు నియమకం



**తల్లాడ/ఏప్రిల్16(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం ,జెడ్పిహెచ్ఎస్ ఎ ఫ్ఎ సిహెచ్ఎం గా ఉంగరాల వెంకటేశ్వరరావు నియమించిన్నట్లు బుధవారం నియమిక పత్రాన్ని ఖమ్మం జిల్లా డిఈఓ సోమశేఖర్, తల్లాడ మండల ఎంఈఓ దామోదర ప్రసాదు కు అందించడం జరిగింది, స్వయంగా ఎంఈఓ చేతుల మీదుగా ఉంగరాల వెంకటేశ్వరరావు నియమిక పత్రాన్ని అందుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ వేణు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రూ.4.50 లక్షల గంజాయి పట్టివేత..

## ముగ్గురిపై కేసు నమోదు ఇద్దరి అరెస్ట్

, (నాంపల్లి): ఒడిస్సా మల్కాన్ గిరి జిల్లా ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు హైదరాబాద్ కు గంజాయిని తీసుకువచ్చి అమ్మకాలు జరుగుతుండగా హైదరాబాద్ ఎన్ఫోర్స్మెంట్ బి టీం చంద్రశేఖర్ గౌడ్ సిఐ బృందం పట్టుకున్నారు. నాంపల్లి ఎక్సైజ్ యుని ఆటో గ్యాస్ సమీపంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు చంద్రశేఖర్ గౌడ్ టీం దాడి చేసి గంజాయిని పట్టుకున్నారు. పట్టుకున్న గంజాయి 8.44 కేజీలుగా ఉంటుందని తెలిపారు. ఒరిస్సా నుంచి గంజాయిని తీసుకు వచ్చినటువంటి రాజాసరియా,మనోజ్ కుమార్ ఒరిస్సా మల్కాన్ గిరి జిల్లాకు చెందినటువంటి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు.ఈ కేసులో మరో వ్యక్తి సికింద్రాబాద్ కు చెందినటువంటి హమీద్ పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.పట్టుకున్న 8.44 కేజీల గంజాయి విలువ రూ.4.50 లక్షలుగా ఉంటుందని తెలిపారు.

# క్రమశిక్షణ, ఐకమత్యానికి మారుపేరు ఎన్ సి సి



నర్సంపేట/ఏప్రిల్16(జర్నలిస్ట్ వార్త) :క్రమశిక్షణ, ఐకమత్యానికి మారుపేరు ఎన్ సి సి 10 (టి) బెటాలియన్ అని ఎన్ సి సి అధికారి హవాల్దార్ నిఖిల్, సంతోష్ అన్నారు. బుధవారం వరంగల్ ఎన్సిసి యూనిట్ వారి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన నర్సంపేట విజ్ డమ్ హై స్కూల్ విద్యార్థులకు ఏ సర్టిఫికెట్ ప్రధానం చేసినట్లు విజ్ డమ్ హై స్కూల్ డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు. 2 సంవత్సరాల శిక్షణ అనంతరం డ్రిల్, రాత పరీక్షలో ఉత్తీర్ణత చెందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేయడం జరిగింది. ఎన్ సీ సీ 10(టీ) బెటాలియన్, వరంగల్ విభాగంలో 32 పాఠశాలల నుండి 1500 మంది కేడేట్లు పాల్గొనగా విజ్ డమ్ హై స్కూల్ 10 వ తరగతికి చెందిన టి. సాయితేజ, డి. ఉదయ్, ఎం. అన్వేష్ లు తొలి మూడు స్థానాల్లో నిలవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఎన్ సి సి అధికారి హవాల్దార్ నిఖిల్, సంతోష్ మాట్లాడుతూ ఎన్ సి సి లో చేరడం వల్ల వ్యక్తిగత క్రమశిక్షణతో పాటు, నాయకత్వ లక్షణాలు అలవాడతాయని తద్వారా దేశభక్తి పెంపొందించబడుతుందన్నారు. ఈ సర్టిఫికెట్ ద్వారా విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్లు సైతం పొందవచ్చని వారు పేర్కొన్నారు. పాఠశాల డైరెక్టర్ జావేద్ మాట్లాడుతూ సర్టిఫికెట్ పొందిన విద్యార్థులు పై చదువుల్లో తమ ప్రతిభను చూపుతూ భవిష్యత్తులో మరింతగానో రాణించాలని, తద్వారా ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని ప్రథమ స్థానంలో నిలుపుటకు కృషి చేయాలని వారు పేర్కొన్నారు. పాఠశాల చైర్మన్ జహంగీర్ మాట్లాడుతూ ఎన్ సి సి లో విద్యార్థులు ఎన్నో విషయాలను నేర్చుకున్నారని, ఆ విషయాలను జీవితాంతం తాము అమలు పరచాలని శిక్షణ పొందిన విద్యార్థులను ఆయన అభినందించారు. తమ పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని ఉప్పు హనీ ఢిల్లీలో పాల్గొనే ఆర్డి పరేడ్ వరకు తన వంతు ప్రయత్నం చేయడం గమనార్హమని ఎన్ సి సి థర్డ్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, అకాడమిక్ ఇన్చార్జి నాజియా ఇక్బాల్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీమ్ సుల్తానా, పీఈటీలు రియాజుద్దీన్, రాజేష్, ఇన్చార్జీలు హారిక, అరుణ, యాస్మిన్, కుమారస్వామి లతో పాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా విద్యాభ్యసించాలి

## -ప్రముఖు వైద్ద్యులు గిరగాని సురేష్



**నర్సంపేట/ఏప్రిల్16(జర్నలిస్ట్ వార్త):**విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా విద్యాభ్యసించాలని ప్రముఖు వైద్ద్యులు గిరగాని సురేష్ అన్నారు.గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో డెవలప్ పర్సనల్ డెవలప్మెంట్ పై అవగాహన సదస్సు బుధవారం నర్సంపేట గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో ప్రముఖ ఇంటర్నేషనల్ రేడియాలజిస్ట్ అపోలో హాస్పిటల్ డాక్టర్ గిరిగాని సురేష్ చేత పర్సనాలిటీ డెవలప్మెంట్ పైన ప్రత్యేక ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటితరం పిల్లలకు కేవలం చదివే కాదు చదువుతోపాటు మానసిక దృఢత్వం శాస్త్ర పరిజ్ఞానం కృషి పట్టుదల కలిగి ఉండాలి అన్నారు.విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురికాకుండా మానసికంగా కృంగిపోకుండా వాటిన అధిగమిస్తూ ఉత్సాహంగా విజయతీరాలను చేరుకోవాలని సూచించారు. తన జీవితంలోని అనుభవాలను పిల్లలకు ఉదాహరణగా చెప్పుతూ ప్రస్తుత సమాజంలో నీ విజయాలను జోడిస్తూ విద్యార్థులకు కావలసిన పరిజ్ఞానాన్ని అందించారు గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ తరఫున చైర్మన్ వేములపల్లి సుబ్బారావు అభినందనలు తెలియజేశారు.ఈ సదస్సులో శింగిరిగొండ మాధవ శంకర్ డాక్టర్ జముడు మోతె సమ్మి రెడ్డి,గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్స్ శ్రీరాం కిరణ్, గిరగాని రాహుల్ వర్మ ప్రిన్సిపల్స్ కొత్త ప్రవీణ్ కుమార్,గూడురు ప్రవీణ్ , సురేందర్ టీచర్స్ విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు సదస్సులో పాల్గొన్నారు

# తల్లిదండ్రులు లేని చిన్నారులను అక్కున చేర్చుకున్న మహేష్ బాబు ఫౌండేషన్

**- రూ. 30 వేలు స్కాలర్షిప్ అందజేత. - విశ్వశాంతి లో చేరిన చిన్నారులు**







**సత్తుపల్లి/ఏప్రిల్16(జర్నలిస్ట వార్త):** సత్తుపల్లి మండలం కాకర్లపల్లి లో తల్లిదండ్రులను కోల్పోయిన నిరుపేద విద్యార్థులు చల్లారి ప్రదీప్ కుమార్, శ్రీ శరణ్య సూపర్ స్టార్ కృష్ణ స్కాలర్ షిప్ కుఎంపికయ్యారు. ఆ చిన్నారుల చదువు నిమిత్తం మహేష్ బాబు ఫౌండేషన్ నిర్వాహకులు నమ్రత రూ. 30 వేలు స్థానిక విశ్వశాంతి విద్యాలయానికి చెల్లించారు. ఈ సందర్భానీ పురస్కరించుకొని బుధవారం విశ్వశాంతి లో జరిగిన సమావేశంలో మహేష్ బాబు, నమ్రత లకు అభిమాన సంఘ బాధ్యులు అభినందనలు తెలిపారు. ఈ చిన్నారుల తల్లి గుండె జబ్బుతో, తండ్రి మెదడు జబ్బుతో రెండేళ్ల క్రితం చనిపోయారు. సూపర్ స్టార్ కృష్ణ అభిమాన సంఘ బాధ్యులు గుమ్మడి రవికృష్ణ, కోటమర్తి వెంకటేశ్వరరావు, చల్లారి సత్యనారాయణ ల ద్వారా ద్వారా ఇటీవల విజయవాడలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ విషయం హీరో మహేష్ బాబు సతీమణి నమ్రత దృష్టికి తీసుకు వెళ్లారు. చక్కటి విద్యాబుద్ధులు నేర్పే పాఠశాలలో వీరిని చేర్పిస్తేఅందుకు అయ్యే ఖర్చును తాను చెల్లిస్తానని నమ్రత వారికి సూచించారు.ఆమె సూచన మేరకు శ్రీ శరణ్య ( 6వ తరగతి), ప్రదీప్ కుమార్( 7వ తరగతి) లను స్థానికవిశ్వశాంతి విద్యాలయంలో చేర్పించారు. ఫౌండేషన్ ద్వారా ఆ మొత్తాన్ని చెల్లించారు.ఈ కార్యక్రమంలో సృజన సాహితీ సంస్థ నిర్వాహకులు రామకృష్ణ, విశ్వశాంతి యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**-కుర్చీలకు పరిమితమైన వ్యవసాయ అధికారులను సస్పెండ్ చేయాలి -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్.**





చెన్నారావుపేట/ఏప్రిల్16(జర్నలిస్ట్ వార్త): చెన్నరావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో అకాల వర్షానికి నెలమట్టమైన వరినీ, తడిసిన మొక్కజొన్నలను సిపిఎం ఆధ్వర్యంలో పరిశీలించారు, అనంతరం నిర్వహించిన సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ మాట్లాడుతూ. ఆరు కాలం కష్టపడి పంట చేతికొచ్చే క్రమంలో అకాలవర్షం పడడంతో రైతుకు కన్నీరే మిగులుతున్నాయని ఆవేదన చెందారు, ప్రభుత్వం రైతులకు జరిగిన నష్టాన్ని అంచనవేసి నష్టపరిహారం అందించడంలో విఫలమైందని ఆయన అన్నారు, ఎల్లవేళలా రైతుల యొక్క కష్టాలను, సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లే వ్యవసాయ అధికారులు కుర్చీలకే పరిమితమై చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు, కుర్చీలకే పరిమితమవుతున్న వ్యవసాయ అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు, మొక్కజొన్నలకు 3000 రూపాయలు గిట్టుబాటు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు, ప్రభుత్వం తక్షణమే పంట నష్టాన్ని అంచనావేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పెరుమాండ్ల అమరేందర్ రెడ్డి, కుక్కల రాజు, రైతులు ఎండి భాషమీయ, లంకలపల్లి రాజాలు,రాములు, దొనకొండ భూపాల్ రెడ్డి, పప్పు శ్రీపాల్, కుక్కల రాజు, అందే వీరేశం, మోర శంకర్, గుల్లపల్లి బాబు, కుక్కల కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.





# అర్ధరాత్రి గాలి వర్ష బీభత్సం

**-రైతులు ఆరబెట్టుకున్న మొక్కజొన్నలు నెలపాలు -ఆదుకోవాలంటు ప్రభుత్వాన్ని వేడుకలు..**



**చెన్నారావుపేట/ఏప్రిల్16(జర్నలిస్ట్ వార్త)::** గాలి వాన ఒక్కసారి భీభత్సవం సృష్టించింది. రేకుల షెడ్ల ఇండ్లు, చెట్లు నేలమట్టం చేసింది. మండలంలో మంగళవారం సాయంత్రం భారీగా వీచిన గాలులతో కురిసిన అకాల వర్షం జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. మండల కేంద్రంతోపాటు, 30 గ్రామాల్లో పలు చోట్ల రేకుల షెడ్ల ఇండ్లు భారీగా వీచిన గాలి వానకు లేచిపోయాయి. గాలి వాన బీభత్సానికి ఇండ్ల పై రేకులు లేకుండా కొట్టుకుపోవడంతో నిలువ నీడ లేక బాధితులు నిరాశ్రయులయ్యారు. గ్రామాల్లో చెట్లు వేర్లతో సహా పడిపోయి విద్యుత్ తీగలు, కరెంట్ పోల్స్ సైతం గాలి వేగానికి అక్కడక్కడ దెబ్బతినగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అకాల వర్షం భారీగా వీచిన గాలి ఒక్కసారిగా జనజీవనాన్ని అతలాకుతలం చేసింది. గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో రాత్రంతా చీకట్లోనే మగ్గాల్సిన పరిస్థితి నెలకొంది. మండల కేంద్రంలో ని బతుకమ్మ మోరి వద్ద కొంతమంది రైతులు మొక్కజొన్నలు ఆరబోయ గా వర్షానికి కొట్టుకపోవటం జరిగింది.గాలి వానకు నిరాశ్రయులైన ఇండ్ల లబ్ధిదారులను,రైతులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధితులు కన్నీటి పర్యంతమవుతున్నారు.



## జిల్లాలోని అన్ని మండలాలలో జరుగనున్న భూ భారతి అవగాహన సదస్సుల షెడ్యూల్ ను ప్రకటించినజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





I. Mandal Wise Awareness Program Schedule.

| S.No. | Date | Name of the Mandal | Time & Venue |
|---|---|---|---|
| 1 | 17.04.2025 | Ghanpur | 10.00 AM & Rhythuvedhika, Ghanpur. |
| 2 | 19.04.2025 | Kataram | 10.00 AM & Rhythuvedhika, Kataram. |
| 3 | 21.04.2025 | Bhupalpally | 10.00 AM & ASR Gardens, Manjoor Nagar, Bhupalpally. |
| 4 | 22.04.2025 | Chityal | 10.00 AM & Rhythuvedhika, Chityal. |
| 5 | 23.04.2025 | Mahadevpur | 10.00 AM & Rhythuvedhika, Mahadevpur. |
| | | Palimela | 02.00 PM & MPUPS premises, Palimela. |
| 6 | 24.04.2025 | Mahamutharam | 10.00 AM & Rhythuvedhika, Borlagudem. |
| 7 | 25.04.2025 | Regonda | 10.00 AM & Rhythuvedhika, Regonda. |
| | | Kothapalligori | 02.00 PM & Rhythuvedhika, Chinnakodepaka. |
| 8 | 26.04.2025 | Malharrao | 10.00 AM & Rhythuvedhika, Koyyur. |
| 9 | 28.04.2025 | Mogullapally | 10.00 AM & Rhythuvedika, Mogullapally. |
| | | Tekumatla | 02.00 PM & MNR Function Hall, Tekumatla. |

**భూపాలపల్లి/ఏప్రిల్16(జర్నలిస్ట వార్త):** 17వతేది గురువారం నుండిజిల్లాలోని 12 మండలాల్లో భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ భారతి చట్టం పట్ల ప్రజలకు అవగాహన ఉండాలన్న లక్ష్యంతో అన్ని మండలాల్లో రూపొందించిన షెడ్యూల్ ప్రకారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తహసీల్దార్ లను ఆదేశించారు. ఉదయం 10 గంటలకు అవగాహన సదస్సు ప్రారంభం అవుతుందని, అయితే పలిమెల, ఘోరి కొత్తపల్లి, టేకుమట్ల మండలాల్లో మధ్యాహ్నం 2 గంటలకు అవగాహన సదస్సు ప్రారంభం అవుతుందని, ఎండను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నీడ, మంచినీరు ఏర్పాటు వంటి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. చట్టంపై అవగాహన సదస్సు కు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ద్వారా కళాజాత కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం ఆయా మండలాల్లో కళాజాత కార్యక్రమాలు జరిగే వేదికకు ఒక గంట ముందుగానే అనగా ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం 1 గంటకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## చౌక ధరల దుకాణంలో ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారని దుష్ప్రచారం చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

**-జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్**



**భూపాలపల్లి/ఏప్రిల్16(జర్నలిస్ట్ వార్త):** చౌక ధరల దుకాణాల్లో ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారన్న ప్రచారం అవాస్తవం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్ తెలిపారు. అసత్య ప్రచారాలు చేస్తే క్రిమినల్ కేసుల నమోదు చేస్తామని ఆయన తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో చౌక దుకాణాలు ద్వారా ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారని సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారంపై ఆయన బుధవారం ఒక ప్రకటన. విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం ఉన్నాయంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రజలను ఆందోళనకు గురిచేసి, సమాజంలో అశాంతి సృష్టించాలనే దురుద్దేశంతో కొంతమంది సామాజిక మాధ్యమాల్లో ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అలాంటి ప్రచారాలు ప్రజలు నమ్మొద్దని ఆయన సూచించారు. జిల్లాలో పంపిణీ చేసే సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కలిసాయని సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారం చేస్తున్నారని, ప్లాస్టిక్ బియ్యం సరఫరా లేదని అవి పోషకాలు కలిగిన ఫోర్టిఫైడ్ బియ్యమని, ప్రజలు ఆందోళన చెందొద్దని సూచించారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఉద్రిక్తత

**స్టేజీపైనే పరస్పరం విమర్శలు చేసుకున్న మంత్రి, వేముల**



**నిజామాబాద్,( జర్నలిస్ట్ జర్నీ న్యూస్):** నిజామాబాద్ జిల్లా భీంగల్ లో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణిలో ఉద్రిక్తత నెలకొంది.స్టేజ్ పైనే మంత్రి జూపల్లి కృష్ణారావు,బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఒకరినొకరు వాగ్వాదానికి దిగారు. జూపల్లి మాట్లాడుతుండగా డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. దీంతో కాంగ్రెస్,బీఆర్ఎస్ కార్యకర్తలు బాహాబాహీకి దిగారు. మంత్రి జూపల్లి స్టేజ్ పై కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేస్తుండగా తులం బంగారం ఏమైందని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు. వెంటనే మంత్రి జూపల్లి కల్గజేసుకుని 10 ఏళ్లలో మీరు మూడెకరాల భూమి ఇచ్చారా?. నిరుద్యోగ భృతి ఇచ్చారా? గతంలో చేసిన ముఖ్యమంత్రుల అప్పు,10 ఎళ్లలో కేసీఆర్ చేసిన అప్పు సమానం. మేము వచ్చి 16 నెలలే అయింది ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తాం అని మంత్రి జూపల్లి బదులిచ్చారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం తలెత్తడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాలు బాహాబాహికి దిగారు. పోలీసులు కల్గజేసుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. తోపులాట జరగడంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో పోలీసులు స్వల్ప లాఠీచార్జ్ చేయడంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి.

## సొరంగంలో కొనసాగుతున్న సహాయకచర్యలు

**55 రోజులు దాటినా జాడలేని మృతుల ఆనవాళ్లు**

**రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక కమిటీ ఏర్పాటు**

**హైదరాబాద్,( జర్నలిస్ట్ జర్నీ న్యూస్)::** ఎస్ఎల్బీసీ సొరంగంలో చిక్కుకున్న వారి కోసం 55 రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. చివరి 50 మీటర్ల ప్రాంతం వరకు 800 టన్నుల ఇనుము, 1200 క్యూబిక్ మెట్రిక్ టన్నులకు పైగా వ్యర్థాలను తొలగించారు. మిగిలిన ప్రాంతం చాలా ప్రమాదకరంగా ఉందని, మిగిలిన వ్యర్థాలను తొలగిస్తే ప్రతికూల పరిణామాలు ఎదుర్కోవాల్సి రావొచ్చని జీఎస్ఐ హెచ్చరించింది. సహాయక చర్యలు కొనసాగిస్తే సహాయక చర్యల్లో పాల్గొనే వారికి ప్రమాదం ఎదురుకావచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. వీటన్నింటి నేపథ్యంలో అవసరమైన అనుమతులు తీసుకొని సహాయక చర్యలు చేపట్టాలని కమిటీకి ప్రభుత్వం సూచించింది.ఈ క్రమంలో ఎస్ఎల్బీసీ సొరంగంలో సహాయక చర్యల పూర్తి కోసం రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో తీసుకున్న నిర్ణయం మేరకు కమిటీ ఏర్పాటు చేశారు. ఈ మేరకు కమిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది.

# భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**-జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ**








**ఖమ్మం/ఏప్రిల్16(జర్నలిస్ట వార్త)** ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం భూ భారతిపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ఖమ్మం జిల్లాలోని మండల కేంద్రాల్లో భూ భారతి చట్టంపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాల నిర్వహణ, షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, మండల కేంద్రాల్లోని ముఖ్యమైన ప్రదేశాలు, గ్రామ పంచాయతీ ఆఫీసులు, తహసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ వద్ద పోస్టర్స్ ప్రదర్శించాలని, కరపత్రాలను తయారుచేసి గ్రామాలలో పంచాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.ఏప్రిల్ 17 నుండి 30 వరకు ఉదయం 9.00 గంటల నుండి మ. 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నియోజకవర్గ మండల కేంద్రాల వారీగా నిర్వహించు అవగాహన కార్యక్రమాల వివరాలు:-పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలోలి ఏప్రిల్ 17 న ఉదయం 9.00 గంటలకు నేలకొండపల్లి మండలంలో, ఏప్రిల్ 19న ఉదయం 9.00 గంటలకు తిరుమలాయపాలెం మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు కూసుమంచి మండలంలో, ఏప్రిల్ 21 న ఉదయం 9.00 గంటలకు ఖమ్మం రూరల్ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.

ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గంలోలి ఏప్రిల్ 21 న మధ్యాహ్నం 2.00 గంటలకు ఖమ్మం అర్బన్ మండలంలో, ఏప్రిల్ 22న ఉదయం 9.00 గంటలకు రఘునాథపాలెం మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోలి ఏప్రిల్ 22 న మధ్యాహ్నం 2.00 గంటలకు ముదిగొండ మండలంలో, ఏప్రిల్ 23 న ఉదయం 9.00 గంటలకు మధిర మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు ఎర్రుపాలెం మండలంలో, ఏప్రిల్ 24న ఉదయం 9.00 గంటలకు చింతకాని మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు బోనకల్ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.

వైరా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోలి ఏప్రిల్ 25 న ఉదయం 9.00 గంటలకు వైరా మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు ఏన్కూరు మండలంలో, ఏప్రిల్ 26 న ఉదయం 9.00 గంటలకు కొణిజర్ల మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు సింగరేణి మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.

సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోలి ఏప్రిల్ 28 న ఉదయం 9.00 గంటలకు సత్తుపల్లి మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు వేంసూర్ మండలంలో, ఏప్రిల్ 29 న ఉదయం 9.00 గంటలకు కల్లూరు మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు పెనుబల్లి మండలంలో, ఏప్రిల్ 30న ఉదయం 9.00 గంటలకు తల్లాడ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోలి ఏప్రిల్ 30 న మధ్యాహ్నం 2.00 గంటలకు కామేపల్లి మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని, జిల్లాలోని రైతులు, భూ యజమానులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు తమ మండలాల పరిధిలో జరిగే అవగాహన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రేషన్ కార్డులకు సంబంధించి కొత్త కార్డులు కుటుంబ సభ్యుల పేర్లు చేర్పులు కొరకు మీ సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**





**భూపాలపల్లి/ఏప్రిల్16(జర్నలిస్ట వార్త):** రేషన్ కార్డులకు సంబంధించి కొత్త కార్డులు కుటుంబ సభ్యుల పేర్లు చేర్పులు కొరకు మీ సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో రేషన్ కార్డు లు విచారణ, ఆన్లైన్ నమోదు తదితర అంశాలపై తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన మరియు గ్రామసభలలో స్వీకరించిన దరఖాస్తులను వెంటనే విచారణ చేసి అర్హత మేరకు మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. రేషన్ దుకాణాల్లో పంపిణీ చేసే సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కలిసాయని సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారం చేస్తున్నారని అలాంటి దుష్ప్రచార ప్రచారం ప్రజలు నమ్మొద్దని ఆయన ప్రజలకు సూచించారు. అసత్య ప్రచారం చేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ప్లాస్టిక్ బియ్యం సరఫరా లేదని ఫోర్టిఫైడ్ బియ్యమని, ప్లాస్టిక్ బియ్యం సరఫరా చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేసే వ్యక్తులపై పోలీస్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. తప్పుడు ప్రచారాలను ప్రజలు విశ్వసించొద్దని తప్పుడు వార్తల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సమాజంలో అశాంతిని సృష్టించాలని దురుద్దేశంతో కొందరు సామాజిక మాద్యాలలో ప్రచారం చేస్తే సంబంధిత అకౌంట్ హోల్డర్ల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ఈ నెల నుండి సన్న బియ్యం పంపిణీ ప్రారంభం కాగా ఇప్పటివరకు 88.21 శాతం పంపిణీ జరిగినట్లు తెలిపారు. పంపిణీ తేదీ 15 వరకు ఉండగా దానిని 17వ తేదీ వరకు పెంచినట్లు తెలిపారు. ఇట్టి అవకాశమును జిల్లాలోని రేషన్ కార్డు దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నెలవారిగా చౌకధరల దుఖానాల తనిఖీలు చేసి సన్న బియ్యం పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రారంభం అవుతున్నందున మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిత్యం తనిఖీలు చేస్తూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలని తెలిపారు. %దీ%ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి ముఠా గుట్టు రట్టు

## -భూపాలపల్లి డిఎస్పి, ఏ. సంపత్ రావు.

**భూపాలపల్లి/ఏప్రిల్16(జర్నలిను వార్త):** భూపాలపల్లి ఉపమండల పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో భూపాలపల్లి డిఎస్ పి, ఏ. సంపత్ రావు మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం 05.00 గంటలకు గంజాయి రవాణా గురించి నమ్మదగిన సమాచారం మేరకు భూపాలపల్లి డిఎస్పి, ఏ. సంపత్ రావు ఆదేశాల మేరకు చిట్యాల సిఐ మల్లేశ్ పర్యవేక్షణలో ఎస్ఐఐ అశోక్ తన సిబ్బందితో కలిసి రవినగర్ గ్రామ శివారులో గల మంగలోని కుంట మత్తడి వద్ద మాటు వేసి ఉండగా ముగ్గురు వ్యక్తులు Rs.5,60, 500/- (71 కేజీ 50,000) విలువ గల 11 కిలోల 210 గ్రాముల నిషేదింపబడిన ఎండు గంజాయి ఒక 7 పట్టుకొని ఉండగా, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా, వీరు సంపాదించే డబ్బులు జల్సాలకు సరిపోకపోవడంతో గత కొద్ది రోజులుగా వీరు అక్రమంగా ఒరిస్సా



రాష్ట్రం లోని కొండ ప్రాంతాలలో గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర తక్కువ ధరకు తెచ్చి భూపాలపల్లి ఘనపురం మండల్ పరిసర ప్రాంతాల్లో అమ్ముతున్నారని తెలిపినారు.

**నిందితుల వివరాలు:**

1) ఆరెల్లి అఖిల్ తండ్రి: కుమారస్వామి, వయసు: 23సం.లు, కులం: గౌడ, వృత్తి: వ్యవసాయం, నివాసం: గుర్రంపేట్ గ్రామం, భూపాలపల్లి మండలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా. (ఇతను గతంలో హన్మకొండ పోలీసు స్టేషన్ లో గంజాయి కేసు (FIR No. 198/2025) లో నేరస్తుడు2) ఆముదాల కార్తీక్ తండ్రి: ఓదెలు, వయసు: 25 సం. లు, కులం:మాదిగ, వృత్తి: డ్రైవరు నివాసం: మల్హర్రావు వీధి, చెల్పూర్ గ్రామం, ఘనపూర్ (M) మండలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా 3) ముస్కే రోహిత్ తండ్రి: రవి, వయసు: 21 సం. లు, కులం: బోయ, వృత్తి: డ్రైవరు, నివాసం: వరికోల్ గ్రామం, నడికూడ మండలం, వరంగల్ జిల్లా. ఈ సందర్భంగా భూపాలపల్లి డిఎస్ పి, ఏ. సంపత్ రావు గారు మాట్లాడుతూ గంజాయి నియంత్రణకు ప్రజలు సహకరించాలని, పూర్తి స్థాయిలో నియంత్రించుటకు పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని, గంజాయి కి సంబంధించిన ఈ సమాచారం ఉన్నా డయల్-100 ద్వారా గాని స్థానిక పోలీసు అధికారికి చేరవేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఇట్టి 11 కిలోల 210 గ్రాముల పట్టుకోవడంలో ఉత్తమ విధులు నిర్వహించిన చిట్యాల సీఐ మల్లేశ్, సిసిఎస్ సిఐ వెంకటేశ్వర్లు మరియు ఘనపురం (ము) ఎస్ ఐ అశోక్, సిసిఎస్ ఎస్ఐ భాస్కర్ రావు సిబ్బంది పి సి -జే. శ్రీనివాస్, పి సి - ఏ, అశోక్, పి సి -పి. క్రాంతి మరియు పి సి -పి. నేతాజీ లను భూపాలపల్లి డి ఎసిపి, ఏ. సంపత్ రావు ప్రత్యేకంగా అభినందించారు.

# రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు.



తల్లాడ/ఏప్రిల్16(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలం కేంద్రంలో గ్రామాలలోని అకాల వర్షంతో తడిచిన మొలకులు వచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేయాలని బిల్లుపాడు గ్రామానికి చెందిన రైతులు , ఉప్పెర్ల శ్రీనివాసరావు రాయల నరసరావు ,కృష్ణయ్య రైతులు ఆవేద వ్యక్తం చేస్తున్నారుసొసైటీ డైరెక్టర్ గుంటుపల్లి వెంకటయ్య మాట్లాడుతూ తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,ఎకరానికి 20 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, ముందు చూపు లేకపోవడంతో అకాల వర్షాలకు జిల్లాలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.. ,మిలర్లను ఒప్పించటం లో విఫలం అవటం తోనే, మిల్లర్లుకటింగ్ పేరుతో కింటాకు 5 నుంచి పది కిలోలు అడుగుతూ గ్రామాల్లో కాటాలు వేయకుండా కాలం గడుపుతున్నారు రాయల రమేష్ అనే రైతు ఆవేద వ్యక్తం తెలియజేస్తున్నారు. ఈ పరిస్థితి ఏర్పడింది అని ప్రభుత్వం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క బిల్లుపాడు రామచంద్రపురం మల్లారం అంజనాపురం కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం వర్షానికి తడిచిపోయిందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిల్లాకు ప్రత్యేక అధికారిని నియమించి తడిచిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేల



రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

అధికారుల పర్యవేక్షణ లేకుండా, రైతే రాజ్యంగా కాంగ్రెస్ పాలన అని మాయమాటలు చెప్పి రైతులను ప్రభుత్వం ఆగమాగం చేసిందని, దుయ్యబట్టారు. కనీసం కలెక్టర్ కానీ జిల్లా అధికారులు కానీ మండల అధికారులు కానీ ఇంత పెద్ద ఎత్తున రైతులకు నష్టం కలిగితే కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన పాపాన పోలేదని, రాబోయే కాలంలో రైతులు ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. మన జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడ ఈ జిల్లాకు ఏమి ఉపయోగం లేదని మంత్రులందరూ



ఆకాశంలో హెలికాప్టర్ల మీద తిరగడమే సరిపోతుందని భూమిని నమ్ముకున్న రైతుల కోసం భూమ్మీదికి దిగాలని ఎద్దేవా చేశారు. ధాన్యం వెంటనే కొనుగోలు చేయకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతాం సొసైటీ డైరెక్టర్ గుండుపల్లి వెంకటయ్య అన్నారు

# పనుల కోసం తెస్తే...
# తుప్పు పట్టె...!

- నిరుపయోగంగా మారిన లక్షల విలువైన వాహనాలు
- రోడ్ల పక్కన ఉత్సవ విగ్రహాలుగా మారుతున్న వైనం
- పట్టించుకోని యజమానులు





పర్వతగిరి/ఏప్రిల్ 16(జర్నలిస్ట్ వార్త): అభివృద్ధి పనులు చేపట్టడానికి గాను వివిధ రకాలైన వాహనాలను సదరు కాంట్రాక్టర్లు తీసుకొని వచ్చారు. పనులు చేస్తున్న క్రమంలో వాహనాలు మరమ్మత్తులకు గురి కావడంతో అక్కడే నిరుపయోగంగా వదిలేశారు. పనులు పూర్తయినప్పటికీ వాహనాలను పట్టించుకోకపోవడంతో రోడ్డు పక్కన తుప్పుబట్టి శిథిలావస్థకు చేరుతున్నాయి. లక్షల విలువైన వాహనాలను రోడ్ల పక్కన అనామకుల్లా వదిలేయడంతో పలువురు గ్రామస్తులు ముక్కున వేలేసుకుంటున్నారు. స్క్రాప్ చొప్పున విక్రయించినా లక్షలు వస్తాయని, కానీ వాహనాలను ఇలా రోడ్డు పక్కన వృధాగా వదిలేస్తే ఏమొస్తుందని చర్చించుకుంటున్నారు. మండలంలోని రోళ్లకల్లు గ్రామంలో ఆకేరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలని చేపట్టిన పనుల్లో ఎక్స్కవేటర్ తీసుకువచ్చారు. అది మరమ్మతులకు గురి కావడంతో అక్కడే వదిలేసారు. ఇదే గ్రామంలో బీటి రోడ్డు పనులకు గాను రెండు లారీలను తీసుకువచ్చారు. వాటిని సైతం రోడ్డు పక్కన వృధాగా వదిలేశారు. అన్నారం షరీఫ్ గ్రామంలో రోడ్లు చేయడానికి గాను రోడ్డు రోలర్ తీసుకొని వచ్చారు. అది కూడా మరమ్మతులకు గురి



కావడంతో రోడ్డు పక్కన వదిలేశారు. లక్షల విలువ చేసే వాహనాలు రోడ్డు పక్కన ఉత్సవ విగ్రహాలుగా మారాయి.

# వ్యవసాయరంగంలో ఎఐ వినియోగం

### అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల

హైదరాబాద్,ఏప్రిల్ 16(జర్నలిస్ట్ వార్త): వ్యవసాయ రంగంలో ఎఐ వినియోగం చాలా అవసరమని, ఈ దిశా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు , డైరెక్టర్ గోపి తదితరులతో సచివాలయంలో మంత్రి సమీక్షించారు. ఈ సంవత్సరం చేపట్టబోయే వివిధ పథకాలలో సాంకేతికత వినియోగించే దిశగా వివిధ సాంకేతిక కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ పంటలలో చీడపీడలను ముందుగానే గుర్తించి, రైతులను ముందుగానే అలర్ట్ ఇవ్వడం, ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు జరిగే పంటనష్టంపై త్వరితగతిన అంచనావేయడం, పంటల కొనుగోళ్లకు సంబంధించి ముందుగానే దిగుబడులు అంచనా వేయడం అదేవిధంగా నమోదైన సాగువిస్తీర్ణాలను ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా సరిపోల్చడం, ఇలా ప్రతీ అంశములోను ఏ.ఐ ని వాడుకొనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని, ఆ దిశగా సాంకేతికతను జోడించి రైతులకు మేలు చేసే సాంకేతిక కంపెనీలతో తమ ప్రభుత్వం కలిసి పనిచేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ఉపగ్రహ ఛాయాచిత్రాల డాటాను వివిధ అవసరాలకు వాడుకొనే విధంగా వ్యవసాయ మరియు ఉద్యాన విశ్వవిద్యాలయాలను కూడా భాగస్వాములను చేస్తామని తెలియజేశారు. వివిధ రాష్ట్రాలలో సాంకేతికతను వినియోగించి వారు అమలు చేస్తున్న పథకాలను తెలియజేశారు. ముఖ్యంగా చీడ పీడ లను ముందే గుర్తించి ।శస ÷ఔశసగ ÷ాషుప ద్వారా రైతులను అప్రమత్తం చేయడం, దిగుబడుల అంచనా, సర్వేనెంబర్ వారీగా సాగైన విస్తీర్ణం, మున్నగునవి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ??వ్యవసాయకార్యదర్శి గారు మాట్లాడుతూ, ఆయా కంపెనీలు సాంకేతిక సామార్థం, అమలు తీరు మరియు అవసరమయ్యే నిధులు, రైతులకు కలిగే ప్రయోజనం గురించి సమర్పించాల్సిందిగా ఆదేశించారు.

# సత్తుపల్లి డిపో హైర్ బస్ డ్రైవర్ నిజాయితీ

**సత్తుపల్లి/ఏప్రిల్16(జర్నలిస్ట్ వార్త):** ప్రయాణికులు పోగొట్టుకున్న రూ 25వేలు విలువ చేసే ఫోన్ ను తిరిగి అప్పగించిన సత్తుపల్లి హైర్ బస్ డ్రైవర్ ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామం బీసీ కాలనీకి చెందిన ఆర్ జె ప్రకాష్ఠ సతుపెల్లి డిపో బస్సులో ప్రయాణికుడు పోగొట్టుకున్న రూ 25000 విలువచేసే వైవో 28 ఫోన్ ను తిరిగి అప్పగించిన హైర్ బస్ డ్రైవర్ ప్రకాష్, టీఎస్ 04 యు డీ 0666 బస్సులో ఖమ్మం నుండి సత్తుపల్లి వెళుతున్న బస్సులో కల్లూరు మండలం బోడుమల్లె గ్రామానికి చెందిన ఉప్పు గండ్ల రామకృష్ణ కల్లూరుకు ప్రయాణం చేస్తున్న సమయంలో తన వద్ద ఉన్న రూ





25000 చేసే మొబైల్ను మర్చిపోయి కల్లూరు దగ్గర దిగి వెళ్లిపోయినాడు. తర్వాత మొబైల్ లేదు అని గమనించి టికెట్ మీద ఉన్న నెంబర్ తో డ్రైవర్ నెంబర్ను తీసుకుని ఫోన్ చేయగా వెనుక సీటులో ఉన్న మొబైల్ ను గమనించిన డ్రైవర్ తన వద్ద ఉన్నది అని చెప్పగా సదరు ప్రయాణికుడు వద్ద ఉన్న ఆధారాలు చూపించడంతో దొరికిన మొబైల్ ను సత్తుపల్లి డిపో వద్ద అసిస్టెంట్ మేనేజర్ పి విజయశ్రీ ,సుబ్బారావు సమక్షంలో అప్పగించడం జరిగినది. పోగొట్టుకున్న మొబైల్ తిరిగి దొరుకుతుందని అనుకోలేదని సత్తుపల్లి డిపోమేనేజర్ యు రాజ్యలక్ష్మికి, యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**పర్వతగిరి/ఏప్రిల్ 16( జర్నలిస్ట్ వార్త):** మండలంలోని మాల్యా తండా ,కల్లెద, రావూరు, అన్నారం గ్రామాల్లో ఎంపీడీవో శంకర్ నాయక్, డీపీఎం భవానీ, ఎంపీవో పాక శ్రీనివాస్, ఏపీఎమ్ కృష్ణమూర్తి, వివిధ గ్రామాల రైతులు అధికారులు మహిళా సంఘా సభ్యుల చే బుధవారం ప్రారంభి%శీ%చారు. కొనుగోలు కేంద్రాలను ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సన్న ధాన్య రకానికి 2320 ం500 బోనస్ కలిపి గవర్నమెంట్ ఇస్తున్నది అని, కామన్ గ్రేడ్ కి 2300 రూపాయలు ఇస్తున్నారని అన్నారు. రైతులు కూడా ధాన్యాన్ని తాలు లేకుండా తేమ 17 శాతం ఉండేలా రైతు చూసుకున్న తర్వాతనే కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని అన్నారు. కొనుగోలు కేంద్రము నిర్వాహకులకు రైతుల కు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు %జజ% లు కాంతయ్య, రమాదేవి, సుధాకర్ పాల్గొన్నారు.

# కంఠమహేశ్వర స్వామికి బోనాలు





పర్వతగిరి/ఏప్రిల్ 16(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండల కేంద్రంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కంఠమహేశ్వర స్వామి- సురమాంబ దేవిల కళ్యాణ మహోత్సవానికి గౌడ కులస్తులు, మహిళలు బుధవారం రాత్రి భారీ ఎత్తున బోనాలతో తరలివెళ్లి మొక్కులు సమర్పించుకొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు

వరంగల్/ఏప్రిల్ 16(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో బుధవారం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. వర్ధన్నపేట, కట్రియాల, ఇల్లంద ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో పర్యటించి వైద్యులు, వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవాలు, సమయపాలనపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ





ప్రసావాలు జరిగే విధంగా ప్రోత్సహించాలన్నారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు, నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించేల కృషి చేయాలన్నారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ, ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్స పొందాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించారు. సిబ్బంది సమయపాలన పాటించి, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని ఆదేశించారు. వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవలు, సిబ్బంది విధులపై తగిన సూచనలు చేశారు. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని తెలిపారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నది, ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటు వ్యాధులు, వడదెబ్బ గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎండ దెబ్బకు గురైన వారికి ప్రథమ చికిత్స చేయాలని, ఎలాంటి వ్యాధులకు గురైన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని ఆదేశించారు. ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు కార్నర్ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పల్లె దవఖాన డాక్టర్ కమల్ కిశోర్, ఎల్డి కంప్యూటర్ నాగరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బెంగాల్ అల్లర్లలో ముగ్గురు మృతి

## పదిలక్షల చొప్పన సిఎం ఎక్స్‌గ్రేషియా ప్రకటన

కోల్‌కతా, ఏప్రిల్ 16(జర్నలిస్ట్ వార్త):

వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లతో గత కొద్ది రోజులుగా బెంగాల్ అట్టుడుకుతోంది. వక్ఫ్ చట్టాన్ని నిరసిస్తూ పెద్ద ఎత్తున ముస్లింలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. పలు చోట్ల హింస చెలరేగడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయాలయ్యాయి. ఇక పోలీస్ బలగాలు రంగంలోకి దిగి లాఠీఛార్జ్ చేసి చెదరగొట్టారు. అయినా కూడా అక్కడక్కడ అల్లర్లు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక నిరసనకారులు వాహనాలను తగలబెట్టారు. ఇదిలా ఉంటే ముర్షిదాబాద్ హింసలో మరణించిన ముగ్గురు వ్యక్తుల కుటుంబానికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సాయం ప్రకటించారు. రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాను మమత ప్రకటించారు. ఇక అల్లర్లు కారణంగా వందలాది హిందూ కుటుంబాలు ఇళ్లను వదిలి వేరే చోట ఆశ్రయం పొందుతున్నారు. ఇక హింసకు పాల్పడిన 150 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇదిలా ఉంటే వక్ఫ్ చట్టాన్ని బెంగాల్‌లో అమలు చేయబోమని ఇప్పటికే సీఎం మమతా బెనర్జీ ప్రకటించారు. కానీ అల్లర్లు ఆగలేదు. తాజాగా బుధవారం నేతాజీ ఇండోర్ స్టేడియంలో ముస్లిం మతాధికారులు, ఇమామ్‌లు, ముజ్జిన్‌లు, ముస్లిం మేధావులతో మమతా బెనర్జీ అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల బాధ్యతను కోల్‌కతా మేయర్, ముస్లిం సమాజానికి చెందిన సీనియర్ టీఎంసీ నేత ఫిర్హాద్ హకీమ్‌కు అప్పగించారు. శాంతిని నెలకొల్పేందుకు ముస్లిం పెద్దలతో మమత చర్చించనున్నారు.

# ఎపి ఫైబర్ నెట్ ప్రక్షాళన

## తిష్టవేసుకున్న 500 మంది ఉద్యోగుల తొలగింపు

అమరావతి ఏప్రిల్ 16(జర్నలిస్ట్ వార్త): ఏపీ ఫైబర్ నెట్‌కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిని ప్రక్షాళనేసే దిశగా చర్యలకు దిగింది. ఫైబర్ నెట్‌లో దాదాపు 500 మంది ఉద్యోగులను తొలగించింది. సూర్య ఎంటర్‌ప్రైజెస్ ద్వారా నియమించిన వారందరు కూడా ఈ నెలాఖరుకు ఫైబర్ నెట్ నుంచి బయటకు వెళ్లనున్నారు. ఇక ముందు ఎటువంటి పొడిగింపు ఉండబోదని కూడా సంస్థ యాజమాన్యం స్పష్టం చేసింది. వైసీపీ నేతలు చెప్పిన వారినందరినీ గతంలో అప్పటి యాజమాన్యం ఫైబర్ నెట్‌లో చేర్చుకుంది. పులివెందుల, కడప జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వారిని ఉద్యోగులుగా చేర్చిన అంశంపై తీవ్రవిమర్శలు వచ్చాయి. అప్పనంగా ఇందులో సేదదీరుతున్న వారిపై దృష్టిసారించిన కూటమి ప్రభుత్వం దాదాపు 500 మందిని ఫైబర్ నెట్ నుంచి తొలగించింది. గత టీడీపీ హయాంలో అతి తక్కువ ధరకు కేబుల్, నెట్, ఫోన్ సేవలను ప్రభుత్వం అందించింది. తక్కువ ధరకే నెట్ రావడంతో ఏపీలో పెద్ద సంఖ్యలో కనెక్షన్లు తీసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ ఫైబర్ నెట్‌ను అన్ని విధాలుగా నిర్వీర్యం చేశారని ఆరోపణలు వచ్చాయి. వైసీపీ హయాంలో పెద్దల అండదండలతో అనేక మంది ఫైబర్ నెట్‌లో చోటు పొందారు. ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడడంతో పాటు,పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోవడంతో పాటు- కనెక్షన్లు కూడా గణనీయంగా తగ్గిపోయాయి.దీంతో ఇందులో జరిగిన అక్రమాలను బయటపెట్టేందుకు విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. గత ప్రభుత్వ హయాంలో దాదాపు రూ.5400 కోట్ల ఆర్థిక లావాదేవీలు జరుగగా.. దాదాపు రూ.500 కోట్లు- అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయ్యింది. వైసీపీ హయాంలో నియమితులైన ఉద్యోగులు కార్యాలయానికి రాకున్నా, వారికి జీతాలు మాత్రం చెల్లించేవారు. ఈ విషయం కూడా విచారణలో బయటపడింది. ఈ క్రమంలో గత ప్రభుత్వంలో నియమితులైన వారందరినీ పూర్తిగా ఉద్యోగాల నుంచి తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# శ్రీశైలం దారిలో వన్యప్రాణుల రక్షణ

## వాహనాలపై నిషేధంతో సత్ఫలితాలు



శ్రీశైలం, ఏప్రిల్ 16(జర్నలిస్ట్ వార్త):

నల్లమల అటవీ ప్రాంతమైన హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై రాత్రివేళ ప్రయాణాలను నిషేధించిన తరవాత సత్ఫలితాలు ఇస్తున్నాయని స్థానికులు అంటున్నారు. వాహనాల వేగం నిరోధించాలని అన్నారు. ఇక్కడ వాహనాల వేగం కారణంగా అటవీ జంతువులు వాటి కింద పడి చనిపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. దీంతోపాటు రాత్రివేళ ఈ మార్గంలో వాహనాల రాకపోకలపై నిషేధం విధించారు. అటవీ ప్రాంతంలో జాతీయ రహదారిపై వేగంగా వెళుతున్న వాహనాల వల్ల పలు వన్యప్రాణులు మరణించిన నేపథ్యంలో కొత్తగా వాహనాల వేగనియంత్రణకు చర్యలు తీసుకోవాలని సర్కారు నిర్ణయించింది. ఇటీవల స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, వైద్యులు, ఇంజనీర్లతో జరిపిన వన్యప్రాణుల సర్వేలో వెల్లడైన వాస్తవాలతో ఇకనుంచి వన్యప్రాణుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. దీంతోపాటు రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు నల్లమల అటవీ ప్రాంతం గుండా వెళ్లే జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను నిషేధించాలని నిర్ణయించారు. అభయారణ్యంలో రోడ్డు ప్రమాదాల బారినుంచి వన్యప్రాణుల పరిరక్షణ కోసం హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై వాహనాలు 40 కిలోమీటర్ల వేగం కంటే ఎక్కువగా నడపరాదని తెలంగాణ సర్కారు ఆదేశాలు జారీ చేసింది.

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఉద్రిక్తత

## స్టేజీపైనే పరస్పరం విమర్శలు చేసుకున్న మంత్రి, వేముల



నిజామాబాద్, ఏప్రిల్ 16(జర్నలిస్ట్ వార్త):

నిజామాబాద్ జిల్లా భీంగల్ లో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణిలో ఉద్రిక్తత నెలకొంది. స్టేజ్ పైనే మంత్రి జూపల్లి కృష్ణారావు,బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఒకరినొకరు వాగ్వాదానికి దిగారు. జూపల్లి మాట్లాడుతుండగా డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. దీంతో కాంగ్రెస్,బీఆర్ఎస్ కార్యకర్తలు బాహాబాహీకి దిగారు. మంత్రి జూపల్లి స్టేజ్ పై కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేస్తుండగా తులం బంగారం ఏమైందని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు. వెంటనే మంత్రి జూపల్లి కల్గజేసుకుని 10 ఏళ్లలో మీరు మూడెకరాల భూమి ఇచ్చారా?. నిరుద్యోగ భృతి ఇచ్చారా? గతంలో చేసిన ముఖ్యమంత్రుల అప్పు,10 ఎళ్లలో కేసీఆర్ చేసిన అప్పు సమానం. మేము వచ్చి 16 నెలలే అయింది ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తాం అని మంత్రి జూపల్లి బదులిచ్చారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం తలెత్తడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాలు బాహాబాహికి దిగారు. పోలీసులు కల్గజేసుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. తోపులాట జరగడంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో పోలీసులు స్వల్ప లాఠీచార్జ్ చేయడంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి.

# ఉర్దూ దేశీయ భాషే -దానిని తిరస్కరించే అధికారం లేదు

## ఓ కేసులో సుప్రీం కోర్టు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16(జర్నలిస్ట్ వార్త):

సైన్‌బోర్డులకు ఉర్దూ భాషను వాడడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. మహారాష్ట్రలోని ఓ మున్సిపల్ కౌన్సిల్‌కు ఉర్దూ భాషలో రాసిన సైన్ బోర్డు ఉండడాన్ని కోర్టు అంగీకరించింది. జస్టిస్ సుధాన్షు దూలియా, కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు కీలక తీర్పు ఇచ్చింది. ఉర్దూ, మరాఠీ భాషకు రాజ్యాంగం ప్రకారం ఒకే రకమైన హోదా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది. కేవలం మరాఠీ మాత్రమే వాడాలన్న వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. వర్షతై సంజయ్ బగడే అనే వ్యక్తి దాఖలు చేసిన పిటీ-షన్‌ను కోర్టు కొట్టివేసింది. పాటూరు పట్టణంలో ఆయన మాజీ కౌన్సిలర్. పాటూరు మున్సిపల్ కౌన్సిల్ నేమ్‌బోర్డును ఉర్దూలో రాయడాన్ని ఆయన కోర్టులో సవాల్ చేశారు. ఉర్దూ భాష పుట్టింది ఇండియాలోనే అని, కానీ ఆ భాష ముస్లింలకు సొంతమైందని కోర్టు పేర్కొన్నది. హిందువులకు హిందీ భాషను,




ముస్లింలకు ఉర్దూ భాషను బ్రిటీ-ష్ పాలకులు అంటగట్టారని కోర్టు తెలిపింది. అయితే ఉర్దూ భాష గురించి చర్చించే సందర్భం ఇది కాదు అని, కానీ హిందీ, ఉర్దూ భాషలు మిక్స్ అయ్యాయని, హిందీ భాష ఎక్కువ శాతం సంస్కృత భాషగా.. ఉర్దూ భాష పర్షియన్ భాషగా గుర్తింపు తెచ్చుకున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. కానీ బ్రిటీష్ పాలకులు మతం ఆధారంగా రెండు భాషలను విభజించినట్లు అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. ఇప్పుడు హిందీ భాషను హిందువుల భాషగా, ఉర్దూ భాషను ముస్లింల భాషగా అర్థం చేసుకుంటున్నారని కోర్టు తెలిపంది. చాలా దయనీయమైన పరిస్థితి ఎదురైందని, వాస్తవానికి ఐకమత్యం నుంచి విభజన ఏర్పడిందని కోర్టు పేర్కొన్నది. ఉర్దూ భాషకు ఇండియాలో ఆనవాళ్లు ఉన్నాయని, ఒక మతానికి ఆ భాషను ఆపాదించలేమని కోర్టు తెలిపింది. ఉర్దూ భాషను ఓ ఏలియన్‌గా భారతీయులు చూస్తున్నారని, కానీ ఇది నిజం కాదు అని, మరాఠీ.. హిందీ భాషల తరహాలోనే ఉర్దూ భాష కూడా ఇండో-ఆర్యన్ లాంగ్వేజే అని కోర్టు తెలిపింది. ఉర్దూ భాష ఈ నేలపైనే పుట్టినట్లు కోర్టు చెప్పింది. ఆ భాష ఇక్కడే అభివృద్ధి చెంది, వర్ధిల్లినట్లు కోర్టు పేర్కొన్నది. శతాబ్దాల నుంచి ఆ భాష మరింత పదునెక్కిందని, ఎంతో మంది కవులకు చాలా ఇష్టమైన భాషగా మారినట్లు- కోర్టు వెల్లడించింది. మహారాష్ట్ర లోకల్ అథారిటీ లాంగ్వేజ్ యాక్టు 2022 ప్రకారం ఉర్దూ భాషను వాడరాదు అని పిటీ-షనర్ కోర్టులో వాదించారు. కానీ ఆ చట్టం ప్రకారం ఉర్దూను నిషేధిత భాషగా చూడలేమని సుప్రీంకోర్టు చెప్పింది. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ ప్రకారం మరాఠీ, ఉర్దూ భాషలు ఒక్కటే అని కోర్టు పేర్కొన్నది.

# ప్రత్యేక దృష్టి సారించండి

## 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులతో చంద్రబాబు భేటీ





అమరావతి ఏప్రిల్ 16(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవాలని 16వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈరోజు చేసే ప్రతి సాయం అది భారత్‌ను నిలబెడుతుందని అన్నారు. రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూసి ఆర్థిక సాయం అందించాలని... స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వాలన్నారు. బుధవారం సచివాలయంలో ఆర్థిక సంఘం సభ్యులతో సీఎం సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం అధికారులకు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు స్వయంగా స్వాగతం పలికారు. ఇక, సచివాలయంలోని మొదటి బ్లాక్ లో ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు లాంటి అంశాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు- చేశారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శించి ఆర్థిక సంఘం బృందానికి వివరించారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. నేడు మీరు సాయం చేసి నిలబెడితే... రేపు దేశం సాధించే విజయాల్లో కీలకంగా ఉంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని అండగా నిలవాలని 16వ ఆర్థిక సంఘాన్ని సీఎం కోరారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన 93 కేంద్ర పథకాల్లో 72 తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్ర పురోగతిపై ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శన ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌కు ఆర్థిక సంఘం ప్రశంసలు కురిపించింది. దీనిపై ప్రధానికి వివరించారా అని 16 ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఫోటో ఎగ్జిబిషన్‌లో ప్రధానంగా పోలవరం ప్రాజెక్ట్, బనకచర్ల ప్రాజెక్ట్ అంశాలను ఉంచారు. అలాగే అమరావతి నిర్మాణంపై వీడియో ప్రజంటేషన్‌ను 16వ ఆర్థిక సంఘానికి చూపించారు. ఆపై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఏ విధంగా దిగజారింది, ఏ విధంగా రాష్ట్రానికి 16వ సంఘం సాయం చేయాల్సి ఉంది అనే విషయాన్ని సీఎం వివరించారు. అలాగే కేంద్రం ఇచ్చే సాయం మరింత పెంచేలా సిఫార్సులు చేయాలని కోరారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వారికి సీఎం వివరించినట్లు తెలుస్తోంది. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై కూడా ఫైనాన్స్ కమిషన్ సభ్యులకు, చైర్మన్‌కు స్పెషన్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులు, వడ్డీలపై 16వ ఆర్థిక సంఘానికి వివరణ ఇచ్చారు. రాష్ట్ర విభజన వల్ల వచ్చిన నష్టం.. కేంద్ర సాయంపై ప్రధానంగా సీఎం చంద్రబాబు వివరించారు... ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ఏపీని ఆర్థికంగా ఆదుకోవాల్సిన పరిస్థితిపై సీఎం చంద్రబాబు ప్రెజెంటేషన్ ఇచ్చారు.. గ్రామీణాభివృద్ధి.. పంచాయితీ రాజ్.. మున్సిపల్ శాఖలకు సంబంధించి కేంద్ర ఆర్థిక సంఘం నిధులు సిఫార్సు చేయాల్సిందిగా సీఎం కోరారు.కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చేస్తోన్న సాయంతో కొంతముందుకు వెళుతున్నా.. గతంలో చేసిన

అప్పులు, వాటికి అవుతున్న వడ్డీలతో ప్రగతి రథం ముందుకు కదలడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై ఫైనాన్స్ కమిషన్ బృందానికి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇక, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, స్వర్ణాంధ్ర విజన్- 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు సీఎం చంద్రబాబు వివరించారు.. విభజన అనంతరం రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక కష్టాలు, తదనంతర పరిణామాలను వివరించారు. గత ఐదేళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం చేయాలని కోరారు సీఎం చంద్రబాబు నాయుడు.. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి లోకేష్ ఈ పాల్గొన్నారు.

-------------

# భూ భారతి రూల్స్ కర పత్రం రిలీజ్

హైదరాబాద్, ఏప్రిల్ 16(జర్నలిస్ట్ వార్త):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం రైతులకు చుట్టంగా అందుబాటులో వుండే లా చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేస్తుంది, ప్రతి రైతుకు ఈ చట్టం లో ఏముందో తెలుసుకునేందుకు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు 'ప్రగతి పథం ' 'సకల జన హితం ' మన ప్రజా ప్రభుత్వం అంటూ కొత్త చట్టం సామాన్యులకు అర్థమయ్యే లా రూపొందించారు భూముల పై వచ్చే అన్ని దరఖాస్తుల పరిష్కారం పై నాలుగు పేజీల కర పత్రం ను ఆవిష్కరించారు వీటిని ప్రతి అవగాహన సదస్సులో రైతులకి అందించేలా ఏర్పాట్లు చేశారు,

**హక్కున్న భూమి రికార్డుల్లో చేరకపోతే భూభారతిలో ఇలా అప్లై చేసుకోండి..!**

తెలంగాణ ప్రభుత్వం భూభారతి రూల్స్ రిలీజ్ చేసింది. ఇక కోర్టుల చుట్టూ తిరగక్కర్లేదని, అప్పీళ్లకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. త్వరలోనే ట్రిబ్యునళ్ల ఏర్పాటు ఉంటుందని తెలిపింది. కలెక్టర్లు, ఆర్డీవోలకు సవరణ అధికారాలు పేర్లు, విస్తీర్ణం, భూమి రకం తదితర అంశాల్లో తప్పులను సరిదిద్దేందుకు చాన్స్ ఉంటుందని స్పష్టం చేసింది.భూమి రికార్డుల్లో ఎలాంటి మార్పులు లేవని, ధరణి డేటాతోనే భూభారతి ఉంటుందని ప్రభుత్వం పునరుద్ఘాటించింది. కలెక్టర్లు, ఆర్డీవోలకు సవరణ అధికారాలు పేర్లు, విస్తీర్ణం, భూమి రకం తదితర అంశాల్లో తప్పులను సరిదిద్దేందుకు చాన్స్ ఉంటుందని స్పష్టం చేసింది. భూరికార్డుల్లో ఎలాంటి మార్పులు లేవని, ధరణి డేటాతోనే భూభారతి ఉంటుందని ప్రభుత్వం పునరుద్ఘాటించింది.

వీలునామా, వారసత్వ మ్యుటేషన్

వీలునామా, వారసత్వం (ఇంటెస్టేట్ లేదా టెస్టమెంటరీ) ఆధారంగా మ్యుటేషన్ కోసం భూభారతి పోర్టల్‌లో తహసీల్దార్‌కు దరఖాస్తు చేయాలి. ఇంటెస్టేట్ వారసత్వం విషయంలో వారసులందరి నుంచి జాయింట్ అఫిడవిట్ సమర్పించాలి. సర్వే/సబ్-డివిజన్ మ్యాప్ (కమిషనర్ నోటిపై చేసిన తేదీ నుంచి) కూడా సమర్పించాలి. తహసీల్దార్ నోటీసు జారీ చేసి, గ్రామ పంచాయతీ, తహసీల్ కార్యాలయంలో ప్రకటన ప్రచురిస్తారు. 7 రోజుల్లో అఫిడవిట్, ఆధారాలు సమర్పించాలి. తహసీల్దార్ రికార్డులను పరిశీలించి, ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించవచ్చు. 30 రోజుల్లో స్పీకింగ్ ఆర్డర్ జారీ చేస్తారు. ఆర్డర్ జారీ కాకపోతే, దరఖాస్తుదారు పేరు డీమ్డ్ మ్యుటేషన్‌గా చేరుతుంది. మ్యుటేషన్ ఆమోదమైతే, కొత్త లేదా అప్‌డేట్ చేసిన పట్టాదార్ పాస్‌బుక్ జారీ చేస్తారు.రికార్డుల సవరణ

హక్కున్న భూమి రికార్డుల్లో చేరకపోతే, రికార్డ్ ఆఫ్ రైట్స్‌లో తప్పు ఎంట్రీ ఉంటే భూభారతి పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికి చట్టం అమల్లోకి వచ్చిన తేదీ నుంచి ఏడాది లేదా తప్పు ఎంట్రీ చేసిన తేదీ నుంచి ఏడాది గడువు ఉంటుంది. దరఖాస్తుదారు పట్టాదారు పాస్‌బుక్, టైటిల్ డీడ్, పహాణీ, రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు లేదా ఇతర ఆధారాలతో అఫిడవిట్ సమర్పించాలి.సంబంధిత అధికారి దరఖాస్తుదారుకు, రికార్డుల్లో ఉన్న వ్యక్తులకు, హక్కు కోరే ఇతరులకు నోటీసులు జారీ చేస్తారు. నోటీసు అందిన 7 రోజుల్లో అభ్యంతరాలు సమర్పించాలి. అభ్యంతరాలు లేకపోతే, మెరిట్ ఆధారంగా నిర్ణయం తీసుకుంటారు. అధికారి భూరికార్డులను పరిశీలించి, ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించవచ్చు. విచారణ జరిపి 60 రోజుల్లో స్పీకింగ్ ఆర్డర్ జారీ చేస్తారు. ఈ ఆర్డర్‌ను పోర్టల్‌లో అందుబాటులో ఉంచి, పార్టీలకు తెలియజేస్తారు.

# ఢిల్లీ 'సూపర్' విజయం

## రాణించిన రాహుల్, అభిషేక్, అక్షర్ -రాజస్థాన్‌పై ఉత్కంఠ విజయం





న్యూఢిల్లీ: ఆద్యంతం హోరాహోరీగా సాగిన పోరు.. ఈ సీజన్‌లో జరిగిన తొలి సూపర్ ఓవర్‌లో పైచేయి సాధించిన ఢిల్లీ క్యాపిటల్స్ మళ్లీ గెలుపు బాటపట్టింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించిన ఢిల్లీ మళ్లీ టాప్‌కు చేరుకొంది. 188 పరుగుల వద్ద ఇరు జట్ల స్కోర్లు సమం కావడంతో.. మ్యాచ్ ఫలితం సూపర్ ఓవర్‌కు దారితీసింది. సూపర్ ఓవర్‌లో మొదట రాజస్థాన్ 11/2 స్కోరు చేయగా.. ఢిల్లీ 4 బంతుల్లోనే 13 పరుగులు చేసి గెలిచింది. స్టబ్స్ సిక్సర్‌తో మ్యాచ్‌ను ఫినిష్ చేశాడు. అంతకుముందు తొలుత ఢిల్లీ 20 ఓవర్లలో 5 వికెట్లకు 188 పరుగులు చేసింది. అభిషేక్ పోరెల్ (49), కేఎల్ రాహుల్ (38), అక్షర్ పటేల్ (14 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సలతో 34), స్టబ్స్ (34 నాటౌట్) రాణించారు. ఆర్చర్ 2 వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో రాజస్థాన్ ఓవర్లన్నీ ఆడి 188/4తో స్కోరు సమం చేసింది. నితీశ్ రాణా (51), యశస్వి జైస్వాల్ (51) అర్ధ శతకాలు వృథా అయ్యాయి. మ్యాచ్‌లో చివరి ఓవర్‌తో పాటు సూపర్ ఓవర్‌లో కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన స్టార్క్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

అదరగొట్టిన ఓపెనర్లు: ఛేదనలో ఓపెనర్లు జైస్వాల్, శాంసన్ (31) రాజస్థాన్‌కు అదిరే ఆరంభాన్నిచ్చారు. పవర్‌ప్లేలో ఇద్దరూ పోటీపడి మరీ షాట్లు ఆడుతూ.. 34 బంతుల్లో 61 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే, గాయపడిన శాంసన్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. దీంతో ఆరు ఓవర్లకు రాజస్థాన్ 63/0తో నిలిచింది. మధ్య ఓవర్లలో ఢిల్లీ స్పిన్నర్లు పొదుపుగా బౌలింగ్ చేస్తూ పరుగులను కట్టడి చేశారు. ఈ క్రమంలో రియాన్ పరాగ్ (8)ను అక్షర్ బౌల్డ్ చేసి తొలి బ్రేక్ ఇచ్చాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన రాణాతో కలిసి జైస్వాల్ స్కోరు బోర్డును నడిపించాడు. 12వ ఓవర్‌లో సింగిల్‌తో జైస్వాల్ ఫిఫ్టీ పూర్తి చేసుకోగా.. జట్టు స్కోరు సెంచరీ మార్క్ దాటింది. అయితే, కుల్దీప్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు యత్నించిన జైస్వాల్ క్యాచవుట్ అయ్యాడు. దీంతో రెండో వికెట్‌కు 36 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. సాధించాల్సిన రన్‌రేట్ పెరుగుతుండడంతో రాణా ఎదురుదాడికి దిగాడు. అక్షర్ బౌలింగ్‌లో 6,4,4తో 16 పరుగులు రాబట్టిన రాణా.. కుల్దీప్ వేసిన 16వ ఓవర్‌లో 6,4 బాదాడు. దీంతో లక్ష్యం చివరి 5 ఓవర్లలో 45 రన్స్‌కు దిగివచ్చింది. అయితే, హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొన్న రాణాను స్టార్క్ ఎల్బీగా వెనక్కుపంపడంతో ఢిల్లీ మ్యాచ్‌లోకొచ్చింది. కానీ, జురెల్ (26), హెట్‌మయర్ (15 నాటౌట్) జాగ్రత్తగా ఆడుతూ గెలుపు బాటలో నిలిపారు. కాగా, చివరి ఓవర్‌లో 9 పరుగులు కావాల్సి ఉండగా.. స్టార్క్ 8 పరుగులే ఇవ్వడంతో స్కోరు సమమైంది. చివరి బంతికి రెండు పరుగులు అవసరం కాగా.. సింగిల్ తీసిన జురెల్ రనౌటయ్యాడు.

అక్షర్ దూకుడు: రాజస్థాన్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో.. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ ఇన్నింగ్స్ తడబడుతూనే సాగింది. మందకొడి పిచ్‌పై 14 ఓవర్లకు ఢిల్లీ 106/4 స్కోరు మాత్రమే చేసింది. ఈ క్రమంలో 150 కూడా చేరుకోవడం కష్టమేననిపించింది. కానీ, చివరి ఓవర్లలో స్టబ్స్‌తో కలిసి కెప్టెన్ అక్షర్ పటేల్ 19 బంతుల్లోనే 41 రన్స్ జోడించడంతో స్కోరు బోర్డు రాకెట్ స్పీడ్‌తో దూసుకెళ్లింది. ఆ తర్వాత అశుతోష్ శర్మ (15 నాటౌట్) జతగా స్టబ్స్ వేగంగా 42 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో ఢిల్లీ ఊహించని రీతిలో 180 పరుగుల మార్క్ దాటింది. వీరిద్దరి దెబ్బకు రాజస్థాన్ చివరి 5 ఓవర్లలో 77 రన్స్ సమర్పించుకొంది. అంతకుముందు పోరెల్, రాహుల్ మూడో వికెట్‌కు 63 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకొన్నారు. అయితే, రాహుల్‌ను ఆర్చర్.. పోరెల్‌ను హసరంగ బోల్తా కొట్టించారు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన అక్షర్ ఎడాపెడా షాట్లతో స్కోరు బోర్డులో ఊపుతెచ్చాడు. హసరంగ బౌలింగ్‌లో అక్షర్ 4,4,6తో 19 పరుగులు పిండుకొన్నాడు. తీక్షణ బౌలింగ్‌లో 4,4,6 బాదిన అక్షర్ మరో భారీ షాట్ ఆడే క్రమంలో అవుటయ్యాడు. మెక్‌గుర్క్ (9), కరుణ్ నాయర్ (0) విఫలమయ్యారు.



## లక్నో టీమ్‌తో చేరిన స్పీడ్ స్టార్ మయాంక్

ఐపీఎల్ 2025 ఇంట్రెస్టింగ్‌గా సాగుతోంది. ఉత్కంఠభరిత మ్యాచ్‌లతో అభిమానులను ఉర్రూతలూగిస్తోంది. హై స్కోరు మ్యాచ్‌లతోనే కాకుండా.. లో స్కోరింగ్ గేమ్‌లు కూడా ఫ్యాన్స్‌కు ఫుల్ కిక్ ఇస్తున్నాయి. ఇక ఈ సీజన్‌లో కొత్త కెప్టెన్ రిషబ్ పంత్ నాయకత్వంలో బరిలోకి దిగిన లక్నో సూపర్ జెయింట్స్ పర్వాలేదనిపిస్తోంది. ఇప్పటివరకు 7 మ్యాచ్‌లు ఆడగా.. నాలుగు మ్యాచ్‌ల్లో గెలుపొందింది. 8 పాయింట్లతో పాయింట్స్ టేబుల్‌లో ఐదో స్థానంలో ఉంది. ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే మిగిలిన 7 మ్యాచ్‌ల్లో కచ్చితంగా 8 విజయాలు సాధించాలి. గత మ్యాచ్‌లో చెన్నై చేతిలో ఓటమి పాలైన పంత్ సేన.. ఈ నెల 19న రాజస్థాన్ రాయల్స్‌తో సెకండాఫ్ పోరు మొదలు పెట్టనుంది. ఈ నేపథ్యంలోనే 156.7 వేగంతో బౌలింగ్ చేసే ప్రమాదకరమైన భారత బౌలర్ జట్టులో చేరాడు.టీమిండియా సూపర్ ఫాస్ట్ బౌలర్ మయాంక్ యాదవ్ లక్నో టీమ్‌లో చేరాడు. మయాంక్ రీఎంట్రీపై ఎల్ఎస్‌జీ అధికారికంగా వీడియో ద్వారా ప్రకటించింది. సోషల్ మీడియాలో వీడియోను షేర్ చేస్తూ.. 'మయాంక్ యాదవ్ ఈజ్ బ్యాక్' అనే క్యాప్షన్‌లో ఇచ్చింది. మయాంక్ వెన్నునొప్పి కారణంగా ఆటకు దూరంగా ఉన్నాడు. ఆ తరువాత కోలుకున్నా.. కాలి వేలికి మళ్లీ గాయం కావడం.. ఈ గాయం ఇన్‌ఫెక్షన్‌కు గురి కావడంతో రీఎంట్రీ మరింత ఆలస్యమైంది. గతేగాది టీమిండియా తరుపున అంతర్జాతీయ అరంగేట్రం చేసిన మయాంక్.. బంగ్లాదేశ్‌తో స్వదేశంలో జరిగిన మూడు టీ20 మ్యాచ్‌లలో ఆడాడు. ఆ తరువాత వెన్నునొప్పి కారణంగా దేశీయ సీజన్‌కు దూరమయ్యాడు. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో పునరావాసం పొందాడు. మయాంక్ రీఎంట్రీపై లక్నో సూపర్ జెయింట్స్ కోచ్ జస్టిన్ లాంగర్ సంతోషం వ్యక్తం చేశాడు. మాయాంక్ ఇప్పుడు పరుగెత్తడం.. బౌలింగ్ చేయడం ప్రారంభించాడని.. ఇది భారత క్రికెట్, ఐపీఎల్ రెండింటికీ చాలా మంచి విషయమని అన్నారు. %చీజూా% లో మయాంక్ బౌలింగ్ వీడియో చూశానని.. అతను 90 నుంచి 95 శాతం ఫిట్‌గా కనిపించాడని చెప్పారు. ఈ సీజన్‌కు ముందు ఆటగాళ్ల గాయాలు లక్నో టీమ్‌ను బాగా దెబ్బ తీశాయి.

# సురుచి 'డబుల్'

## వరల్డ్ కప్‌లో రెండు స్వర్ణాలు కైవసం



లిమా (పెరూ): భారత టీనేజ్ షూటర్ సురుచి సింగ్ ఐఎసఎసఎఫ్ వరల్డ్ కప్‌లో రెండు స్వర్ణాలతో సత్తా చాటింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత ఈవెంట్‌లో విజేతగా నిలిచిన సురుచి.. ఆ తర్వాత మిక్స్‌డ్ ఈవెంట్‌లో సౌరభ్ చౌదరితో కలిసి స్వర్ణం నెగ్గడం విశేషం. వ్యక్తిగత ఈవెంట్‌లో సురుచి 243.6 పాయింట్లు స్కోరు చేసి బంగారు పతకం దక్కించుకుంది. 242.3 పాయింట్లతో మనూ భాకర్ రెండోస్థానంలో నిలిచి రజతానికి పరిమితమైంది. చైనా షూటర్ యావో కియాన్‌గ్జున్ కాంస్యం అందుకుంది. ఇక, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ ఈవెంట్ స్వర్ణ పతక పోరులో 17-9తో చైనా జోడీని ఓడించి పసిడి దక్కించుకుంది.

## 26 బంతుల్లో సెంచరీ చేసిన జైన్ నఖ్వీ



ఐపీఎల్ 2025 టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ఆడిన మ్యాచ్‌లలో చాలా మంది బ్యాటర్లు అద్భుతంగా రాణించారు. ప్రియాన్ష్ ఆర్య, అభిషేక్ శర్మ వంటి యువ ఆటగాళ్లు తమ విధ్వంసకర బ్యాటింగ్‌తో అద్భుతాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఐపీఎల్ మధ్యలో 23 ఏళ్ల జైన్ నఖ్వీ 26 బంతుల్లో సెంచరీ సాధించి సంచలనం సృష్టించాడు. జైన్ నఖ్వీని క్రికెట్ లో కొత్త సంచలనంగా చూస్తున్నారు. విశేషమేమిటంటే జైన్ నఖ్వీ చివరి ఓవర్లో 6 బంతుల్లో వరుసగా 6 సిక్సర్లు కొట్టి చరిత్ర పుటల్లో తన పేరును నమోదు చేసుకున్నాడు. యూరోపియన్ టీ20 మ్యాచ్ లో జైన్ నఖ్వీ ఎంతో మంది బ్యాటర్లు కూడా కలలు కనే దానిని సాధించాడు. యూరోపియన్ టీ20లో టీమ్ సివిడేట్, మారో?ర్ మిలానో జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో జైన్ నఖ్వీ అద్భుతంగా రాణించాడు. మార్ఘోర్ మిలానో తరపున ఆడిన జైన్ నఖ్వీ దాదాపు అద్భుతమే చేశాడు. చివరి ఓవర్లో జైన్ నఖ్వీ వరుసగా 6 బంతుల్లో 6 సిక్సర్లు బాదాడు. 26 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి చరిత్ర సృష్టించాడు. తన సెంచరీ పూర్తి చేసిన తర్వాత కూడా జైన్ నఖ్వీ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. జైన్ నఖ్వీ 37 బంతుల్లో 160 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. జైన్ నఖ్వీ తన ఇన్నింగ్స్ లో 24 సిక్సర్లు, 2 ఫోర్లు కొట్టాడు. జైన్ నఖ్వీ 432.43 స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేశాడు. మొదట బ్యాటింగ్ చేసిన మారో?ర్ మిలానో జైన్ నఖ్వీ సెంచరీతో 2 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది. జైన్ కాకుండా, అటా ఉల్లా 2 పరుగులు చేయగా, వాసల్ హుస్సేన్ 25 పరుగులు చేశాడు. 211 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సివిడేట్ జట్టు 9 ఓవర్లలో 106 పరుగులకు ఆలౌటైంది. సివిడేట్ తరపున షాబాజ్ మసూద్ అత్యధికంగా 34 పరుగులు చేశాడు.జైన్ నఖ్వీ ఇటలీ జట్టు తరపున ఆడుతున్నాడు. జైన్ నఖ్వీ ఇప్పటివరకు 4 టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ల్లో ఇటలీకి ప్రాతినిధ్యం వహించాడు. ఈ కాలంలో జైన్ నఖ్వీ 7 పరుగులు మాత్రమే చేశాడు.

## ఉద్యోగాలను ప్రకటించిన భారతీయ క్రికెట్ కంట్రోల్ బోర్డ్



భారతీయ క్రికెట్ కంట్రోల్ బోర్డ్ ఉద్యోగాలను ప్రకటించింది. బోర్డు బుధవారం ఖాళీల గురించి సమాచారం ఇచ్చింది. మహిళల టీమ్ ఇండియాకు ప్రధాన ఫిజియోథెరపిస్ట్, కోచ్ అవసరం. బిసిసిఐ ఖాళీలతోపాటు అర్హతలు, అనుభవం ఎంత ఉండాలి అనే వివరాలను కూడా స్పష్టంగా తెలిపింది. ఈ పదవుల్లో పని చేసే వ్యక్తులు ఆటగాళ్ల ప్రదర్శనను మెరుగుపరచడంలో సహాయపడతారు. అలాగే గాయాల తర్వాత వేగంగా కోలుకోవడానికి పనిచేస్తారు.భారతీయ క్రికెట్ కంట్రోల్ బోర్డ్ సీనియర్ మహిళల టీమ్ ఇండియా కోసం రెండు ప్రధాన పోస్టులు ఖాళీగా ఉన్నట్టు నోటిఫికేషన్ విడుదల చేసింది. మొదటి పదవి ప్రధాన ఫిజియోథెరపిస్ట్ కోసం అయితే, రెండోది కండిషనింగ్ కోచ్ కోసం. ఈ రెండు పదవుల్లో పనిచేసే వ్యక్తులు బెంగళూరులో ఉన్న బిసిసిఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో పని చేస్తారు. ఫిజియో బాధ్యత ఆటగాళ్లు గాయపడిన తర్వాత ఎక్కువగా ఉంటుంది. ఆటగాళ్ల త్వరగా కోలుకొని మళ్లీ మ్యాచ్‌లు ఆడేలా సహాయపడాలి. దీని కోసం ప్రతిరోజూ సెషన్లు ఉంటాయి. స్పోర్ట్స్ లేదా మస్కులోస్కెలిటల్ ఫిజియోథెరపీ/స్పోర్ట్స్ అండ్ ఎక్సర్‌సైజ్ మెడిసిన్/స్పోర్ట్స్ రీహాబిలిటేషన్‌లో స్పెషలైజేషన్ ఉంటాలి. దీంతోపాటు ఈ ఫిజియో థెరపీ విభాగంలో పీజీ చేసి ఉండాలి. అలాగే ఫిజియోథెరపీలో కనీసం 10 సంవత్సరాల అనుభవం కూడా అవసరం అని బీసీసీఐ నోటిఫికేషన్‌లో పేర్కొంది. దరఖాస్తు చేసే ఫిజియోకు ఏదైనా జట్టు లేదా అథ్లెట్‌తో పనిచేసిన అనుభవం కూడా ఉండాలి అని చెప్పింది. స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ ఆటగాళ్ల కోసం వార్మ్అప్ షెడ్యూల్ చేస్తారు. అలాగే మ్యాచ్‌కు ముందు ప్రాక్టీస్ చేయిస్తారు. వారు ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను కూడా చూసుకుంటారు. దీని కోసం ప్రత్యేక ప్రోగ్రామ్‌లను రూపొందించే బాధ్యత ఉంటుంది. ఈ పదవికి దరఖాస్తు చేసుకోవడానికి కనీసం 7 సంవత్సరాల అనుభవం అవసరం ఉంటుందని బీసీసీఐ తన నోటిఫికేషన్‌లో వెల్లడించింది. అలాగే ఏదైనా జట్టు లేదా అథ్లెట్‌తో పనిచేసిన అనుభవం కూడా ఉండాలి. ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఉన్న అనుభవం బట్టి జీతం ఇస్తారు. సాధారణంగా ఫిజియోథెరపిస్టులకు పది నుంచి 50 లక్షల వరకు జీతం ఉంటే ఛాన్స్ ఉంది. పురుషుల జట్టులో పని చేసేవాళ్లకు కోట్లలో ఇస్తారు. మహిళా జట్టుతో పని చేసే స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్‌కు కూడా పది నుంచి 30 లక్షల వరకు ఇస్తారని తెలుస్తోంది. పురుషుల జట్టు నుంచి లాభాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి అక్కడ పని చేసే స్టాఫ్‌కు ఎక్కువ జీతాలు చెల్లిస్తారు. మహిళా క్రికెట్ జట్టు ఇప్పుడిప్పుడో వృద్ధిలోకి వస్తున్నందున జీతాలు చెల్లింపు కూడా యావరేజ్‌గా ఉంటుంది. ఈ జీతాల గురించి మాత్రం తన నోటిఫికేషన్‌లో ఎలాంటి వివరాలు బీసీసీఐ ఇవ్వలేదు.

# రూ.98,000 దాటిన బంగారం ధర

బంగారం ధర సరికొత్త గరిష్ఠ స్థాయికి చేరుకుంది. 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.98 వేలు దాటింది. ఢిల్లీలో ఒక్కరోజులోనే రూ. 1,650 పెరిగి రూ.98,100 ను తాకింది. సాయంత్రం 4.30 గంటలకు హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల పసిడి రూ.97,700 కు చేరుకుంది.

వెండి ధర కూడా భారీగానే పెరిగింది. కిలో వెండి రూ. 1,900 పెరిగి రూ.99,400లకు చేరింది. మంగళవారం కిలో వెండి రూ. 97,500 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 3,318 డాలర్లకు చేరుకుంది. గోల్డ్ మన్ శాక్స్ అంచనా ప్రకారం బంగారం ధరలు ఈ ఏడాది చివరి నాటికి రూ. 1.25 లక్షలకు పెరిగే అవకాశం ఉంది. వాణిజ్య యుద్ధం, ట్రంప్ సుంకాల ప్రభావంతో బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి.



# తెలుగు దర్శకుడిని కాకా పడుతున్న అర్జున్ కపూర్



అర్జున్ రెడ్డి సినిమాతో టాలీవుడ్‌లో ఒక్కసారిగా పాపులారిటీని సొంతం చేసుకున్న దర్శకుడు సందీప్ రెడ్డి వంగ. అదే సినిమాను బాలీవుడ్‌లో రీమేక్ చేయడంతో అక్కడ కూడా స్టార్ దర్శకుడిగా మారిపోయాడు. కబీర్ సింగ్ సినిమాతో బాలీవుడ్‌లో పరిచయం కావడంతో పాటు, స్టార్ దర్శకుడిగా పేరు దక్కించుకున్న సందీప్ రెడ్డి వంగ తాజాగా రణబీర్ కపూర్‌తో యానిమల్ సినిమాతో తన స్థానంను మరింత పదిలం చేసుకున్నాడు. హిట్స్ లేక ఢీలా పడ్డ బాలీవుడ్‌కి యానిమల్‌తో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని ఇవ్వడంతో సందీప్ రెడ్డి వంగపై హిందీ స్టార్స్‌లో నమ్మకం పెరిగింది. అందుకే ఆయన దర్శకత్వంలో నటించేందుకు ఆసక్తిగా ఉన్నారు. ఆయన దర్శకత్వంలో నటించేందుకు రెడీ అన్నట్లుగా ఇండైరెక్ట్ హింట్స్ ఇస్తున్నారు.%ఇటీవల బాలీవుడ్ నటుడు అర్జున్ కపూర్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ మన తెలుగు దర్శకుడు సందీప్ రెడ్డి వంగపై స్పందించాడు. యానిమల్ చిత్ర దర్శకుడు సందీప్ రెడ్డి సినిమాలను చూస్తూ ఉంటే పిచ్చెక్కుతుందని, ఆయన సన్నివేశాల్లో హీరోల ప్రవర్తన, వారి ఆలోచన తీరు ఆశ్చర్యకంగా ఉంటుందని అర్జున్ కపూర్ అన్నాడు. అర్జున్ రెడ్డి సినిమాలో సందీప్ రెడ్డి వంగ హీరో పాత్రను చూపించిన తీరు నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. ముఖ్యంగా కొన్ని బోల్డ్ సన్నివేశాల్లో హీరోను చూపించి, జనాలను మెప్పించడం కేవలం సందీప్‌కి మాత్రమే చెల్లింది అంటూ ఆయన చెప్పుకొచ్చాడు. అర్జున్ రెడ్డి/కబీర్ సింగ్ సినిమాలోని హీరో పాత్ర ట్రెండ్ సెట్టర్ అనడంలో సందేహం లేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశాడు.సందీప్ వంగ సినిమాల్లో హీరోల చర్యలతో నేను ఏకీభవించను. కానీ వారు ఆలోచించే తీరు, ఒక సంఘటన జరిగినప్పుడు వారు ఆలోచించే విధానం తనకు నచ్చుతుందని అర్జున్ కపూర్ అన్నాడు. ఆయన సినిమాల్లో ఎడిటింగ్, ఫ్రేమింగ్, విజువల్స్, ఆడియో ఇలా ప్రతి ఒక్కటి చాలా స్పెషల్‌గా ఉంటాయని అర్జున్ కపూర్ చెప్పుకొచ్చాడు. యానిమల్ సినిమాలో ఒక ఫైట్ సన్నివేశంలో హీరోను చూపించిన తీరును నేను ఎప్పటికీ మరచి పోలేను అంటూ అర్జున్ కపూర్ చెప్పుకొచ్చాడు. మొత్తానికి సందీప్ రెడ్డి వంగ పై అర్జున్ కపూర్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక దర్శకుడి గురించి నటుడు ఈ స్థాయిలో మాట్లాడుతున్నాడు అంటే కచ్చితంగా అతడి దర్శకత్వంలో ఈ నటుడు నటించాలని ఆశ పడుతున్నట్లు అర్థం చేసుకోవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# విశాఖపట్నంలో డీఎస్‌పీ మ్యూజిక్ కాన్సర్ట్‌కు పోలీసుల అనుమతి నిరాకరణ

### భద్రతా కారణాల దృష్ట్యా పర్మిషన్ ఇవ్వలేమన్న సీపీ శంఖబ్రత బాగ్చి

టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ రాక్‌స్టార్ దేవీశ్రీ ప్రసాద్‌కు ఏపీ పోలీసులు ఊహించని షాక్ ఇచ్చారు. ఈ నెలలో విశాఖపట్నంలోని విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్‌లో డీఎస్‌పీ నిర్వహించాలనుకున్న మ్యూజిక్ కాన్సర్ట్‌కు పోలీసులు అనుమతి నిరాకరించారు. భద్రతా కారణాల దృష్ట్యా పర్మిషన్ ఇవ్వలేమని సీపీ శంఖబ్రత బాగ్చి చెప్పారు. కాగా, విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్ వాటర్ వర్ల్డ్‌లో ఇటీవల ఓ బాలుడు మునిగి మృతిచెందాడు. ఈ ఘటన నేపథ్యంలోనే దేవీశ్రీకి అనుమతి నిరాకరించినట్లు సమాచారం. అయితే, ఈ కాన్సర్ట్‌కు సంబంధించి నిర్వాహకులు ఇప్పటికే చాలా ఏర్పాట్లు చేశారు. భారీగా ఆన్‌లైన్‌లో టికెట్లు కూడా విక్రయించారు. ఇలాంటి సమయంలో ఇప్పుడు పోలీసులు పర్మిషన్ ఇవ్వకపోవడంతో డీఎస్‌పీతో పాటు నిర్వాహకులు, షో టికెట్లు కొనుగోలు చేసిన వారు ఆందోళన చెందుతున్నారు.



# చిత్రసీమలో ఎఐ వినియోగం

### త్వరలోపే కంపెనీ ప్రారంభించనున్న దిల్‌రాజు




టాలీవుడ్ అగ్ర నిర్మాతల్లో ఒకరైన దిల్ రాజు సినీ రంగంలో మరో వినూత్న ప్రయాణాన్ని ప్రారంభించ బోతున్నాడు. క్వాంటం ఏఐ గ్లోబల్‌తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మీడియా కంపెనీని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ కొత్త వెంచర్ ద్వారా సినీ రంగంలో అత్యాధునిక ఏఐ సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చే లక్ష్యంతో మే 4న కంపెనీ పేరు సహా పూర్తి వివరాలను వెల్లడించనున్నారు. ఈ ప్రకటనను దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ అధికారికంగా విడుదల చేసింది, ఈ సందర్భంగా ఓ వీడియోను కూడా షేర్ చేశారు. ఈ కొత్త కంపెనీ వినోద రంగానికి ప్రత్యేకంగా రూపొందించిన అధునాతన ఏఐ సాధనాలను అభివృద్ధి చేసి అందించనుంది. దిల్ రాజు ఈ సహకారం గురించి మాట్లాడుతూ, సినిమా నిర్మాణంలో ఏఐ సాంకేతికత ద్వారా కొత్త అవకాశాలను సృష్టించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ ప్రకటన సినీ అభిమానులు, ఇండస్ట్రీ నిపుణులలో ఆసక్తిని రేకెత్తిస్తోంది.



# డ్రగ్స్ అలవాటున్న వారితో నటించను

### మళయాల నటి విన్సీ సోనీ అలోషియన్

డ్రగ్స్ అలవాటున్న హీరోలతో ఇకముందు నటించకూడదని మళయాల నటి విన్సీ సోనీ అలోషియస్ నిర్ణయం తీసుకున్నారు. గతంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని గుర్తుచేసుకున్న నటి విన్సీ ఈ విషయం చెప్పారు. ఒక సినిమా సెట్స్‌లో హీరో తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని తెలిపారు. అయితే అతడి పేరును మాత్రం విన్సీ వెల్లడించలేదు. సినిమా షూటింగ్ సమయంలో ఆ హీరో డ్రగ్స్ తీసుకున్నాడు. నాతో అనుచితంగా ప్రవర్తించాడు. ఆ షూటింగ్ జరిగినన్ని రోజులు ఎంతో ఇబ్బందిపడ్డా. తన ముందే దుస్తులు మార్చుకోమని ఇబ్బందిపెట్టాడు. అందరి ముందే ఇలాంటి మాటలు మాట్లాడేవాడు. నా జీవితంలో ఇది ఒక అసహ్యకరమైన సంఘటన. దీని తర్వాత ఇక డ్రగ్స్ అలవాటు ఉన్న నటులతో నటించకూడదని నిర్ణయించుకున్నాను. నేను తీసుకున్న ఈ నిర్ణయం వల్ల బహుశా భవిష్యత్తులో నాకు సినిమాల్లో ఎక్కువ అవకాశాలు రాకపోవచ్చు. కానీ, ఈ విషయాన్ని బహిరంగంగా చెబుతున్నాను. ఈ వ్యసనం ఉన్న వారితో నేను నటించను. నాతో అలా ప్రవర్తించిన నటుడి గురించి అందరికీ తెలుసు కానీ ఎవరూ స్పందించలేదు. డ్రగ్స్ తీసుకోవడం అతడి పూర్తి వ్యక్తిగత విషయం కావచ్చు.. కానీ, వృత్తిపరమైన వాతావరణంపై అది ప్రభావం చూపకూడదు. ఇది ఆమోదయోగ్యం కాదని విన్సీ అన్నారు. ప్రస్తుతం విన్సీ సోనీ ఆరోపణలు మలయాళ ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికే ఈ పరిశ్రమలో ఎంతోమంది మహిళలు కాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని జస్టిస్ హేమ కమిటీ- గతేడాది ఓ నివేదిక స్పష్టం

# హరిహరవీరమల్లు పవన్ యాక్షన్ సీన్స్



పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్‌గా సిద్ధమవుతోంది. తాజాగా ఈ సినిమాపై జ్యోతికృష్ణ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఒక యాక్షన్ సీక్వెన్స్‌ను రూపొందించే బాధ్యత పవన్ కల్యాణ్ తీసుకున్నారు. ఈ సినిమాలో మొత్తం ఆరు యాక్షన్ సీక్వెన్స్‌లు ఉన్నాయి. 20 నిమిషాలపాటు- ఉండే ఒక దాన్ని పవన్ రూపొందించారు. ఇది ఎంతో ప్రత్యేకమైనది. ఈ సీక్వెన్స్‌లో 1100 మంది పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ స్టూడియోలో 61 రోజులు దీన్ని చిత్రీకరించాం. దీని కోసం ఆయన ఎంతో కష్టపడ్డారు. గ్రౌండ్ వర్క్ చేశారు. అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్లతో చర్చించారు. సినిమా మొత్తంలో ఇదే హైలైట్ కానుందని తెలిపారు. ఇక ఈ సినిమా కోసం ఆయన ప్రత్యేకంగా గుర్రపు స్వారీలో శిక్షణ తీసుకున్నట్లు జ్యోతికృష్ణ తెలిపారు. ఇందులో పవన్ కల్యాణ్ సరసన నిధి అగర్వాల్ నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆమె కూడా ఇటీ-వల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ సినిమాలోని ప్రతి అంశంలో పవన్ భాగమయ్యారని తెలిపారు. రెండు పార్ట్‌లుగా తెరకెక్కుతున్న ఈ చిత్రం తొలి భాగం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో మే9న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# అరుంధతి,అమ్మోరు లాంటి సినిమా ఓదెల-2

### శర్వానంద్ ఆసక్తికర కామెంట్స్



'ఓదెల 2' టీ-జర్ చూడగానే 'అరుంధతి', 'అమ్మోరు' సినిమాలు చూసిన అనుభూతి కలిగింది. ఏదో మ్యాజిక్ జరగనుందనే నమ్మకం నాకుందని కథానాయకుడు శర్వానంద్ అన్నారు. ఆయన ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 'ఓదెల 2' ప్రీరిలీజ్ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తమన్నా ప్రధాన పాత్రలో సంపత్ నంది సూపర్ విజన్‌లో రూపొందిన పాన్ ఇండియా చిత్రమిది. అశోక్ తేజ దర్శకత్వం వహించారు. హెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్ సింహ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 17న విడుదల కానున్న నేపథ్యంలో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా శర్వానంద్ మాట్లాడుతూ.. 'సంపత్ నందితో ఏడాదిగా కలిసి ప్రయాణిస్తున్నా. ఆయనొక అడిక్షన్. తమన్నా ఆయనతో నాలుగు చిత్రాలు చేశారంటే మామూలు విషయం కాదు. నాకు ఆమెను హీరోయిన్ అని పిలవడం ఇష్టం లేదు. తనొక అద్భుతమైన ఆర్టిస్ట్. రెండు దశాబ్దాలుగా కథానాయికగా కొనసాగడం మామూలు విషయం కాదు. ఒక మాస్ సినిమా కోసం ప్రేక్షకులు ఎలా అయితే ఎదురు చూస్తారో.. 'ఓదెల 2' కోసం అంతే ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్ర ఓపెనింగ్స్ అదిరిపోతాయని నేను బలంగా నమ్ముతున్నా. టీజర్, -ట్రైలర్స్ నాకు బాగా నచ్చాయి. అందరూ కలిసి చాలా మంచి సినిమా చేశారు. ఈ వేసవికి ఇదే బ్లాక్‌బస్టర్ అవుతుందని నా నమ్మకం అన్నారు. ఈ సినిమా, శివశక్తి పాత్ర నా కెరీర్‌లో చాలా ప్రత్యేకం అని తమన్నా అన్నారు. ఈ చిత్రంలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నా. తప్పకుండా ఇది అందరికీ నచ్చుతుంది. మీ స్పందన కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా అంది.



# బంధం బలంగా ఉండాలంటే.. ఒంటరితనం రావద్దు

ప్రజంట్ బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ లో బాగా వినిపిస్తున్న పేరు రష్మిక మందన. సక్సెస్‌లతో దూసుకపోతున్న ఈ ముద్దుగుమ్మ క్షణం తీరిక లేకుండా వరుస షూటింగ్‌లతో బిజీగా ఉంది. బాలీవుడ్‌లో క్రేజీ స్టార్‌గా మారిపోయిన రష్మిక.. ఆయుష్మాన్ ఖురానా తో 'థామా' అనే చిత్రంలో బిజీగా ఉంది. ఇది హారర్ మూవీ కావడంతో గత కొన్ని రోజుల నుంచి నైట్ షూట్ అంటూ తిరుగుతోంది. ఇక మూవీస్ విషయం కాస్త పక్కన పెడితే. రౌడి హీరో విజయ్, రష్మిక ఇద్దరు డేటింగ్‌లో ఉన్నారన్నే వార్తలు ఎప్పటి నుంచో వింటున్నాం. చాలా సార్లు వీరిద్దరు మేము జస్ట్ ఫ్రెండ్ అని చెప్పిన.. ఏ వెకేషన్‌లకు వెళ్లినా ఇద్దరు కలిసే వెళతారు. ఇద్దరూ ఒకే చోట ఉంటారు.. కానీ వేర్వేరు ఫొటోలను షేర్ చేస్తుంటారు. అయితే తాజాగా రష్మిక రిలేషన్ షిప్ గురించి ఓ పోస్ట్ పెట్టింది.. రష్మిక కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు ఆమెకు సంబంధించిన ప్రతి ఒక అప్ డేట్ అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా 'రిలేషన్ స్ట్రాంగ్‌గా ఉండాలంటే పాటించాల్సిన రూల్ ఏంటో తెలుసా? ఎప్పుడూ ఏ క్షణం అయినా సరే ఒంటరిగా బాధపడే రోజు రాకుండా చూసుకోవాలి.. కష్టసుఖాల్లో ఇద్దరూ ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ.. ఎట్టి పరిస్థితుల్లోనూ చేయి విడవద్దు అనే రూల్ పెట్టుకుంటే చాలు' అని ఎక్కడో వచ్చిన ఓ పోస్ట్‌ను, తన ఇన్ స్టా స్టోరీలో షేర్ చేసింది. అంతే కాదు 'ఈ రూల్‌ని నేను కూడా నేను కూడా అంగీకరిస్తున్నా.. ఒప్పుకుంటున్నా' అని రష్మిక రాసుకొచ్చింది.